ప్రజాశక్తి

శనివారం 24 డిసెంబర్ 2022 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా





తెలుగు వైభవం



మహాసభలో మాట్లాడుతున్న సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి వెంకటరమణ

- విజయవాడలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు ప్రారంభం
- కొలువుతీరిన రచయితలు, భాషాభిమానులు
- భాషను పరిరక్షించుకోవాలని వక్తలు అభిప్రాయం
- పలువురు ప్రముఖుల ప్రసంగాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

'స్వభాషను పరిరక్షించుకుందాం - స్వాభిమానాన్ని పెంచుకుందాం' అనే నినాదంతో కృష్ణాజిల్లా తెలుగు రచయితల సంఘం, ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), తానా ప్రపంచ సాహిత్య వేదిక, సిద్ధార్ధ అకాడమి (విజయవాడ) సౌజన్యంతో ప్రపంచ తెలుగు రచయితల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. విజయవాడ నగరంలోని సిద్ధార్ధ ఆడిటోరియంలో మహాసభల ప్రారంభం సందర్భంగా పెద్ద సంఖ్యలు కవులు, భాషాభిమానులు, సాహిత్యవేత్తలు పాల్గొన్నారు. తొలి తెలుగు ప్రధాని పివి నరసింహారావు వేదిక పైన కవి సమ్మేళనాలు, తెలుగు భాషకు జాతీయ ఖ్యాతిని తెచ్చిన భాషాభిమాని, తెలుగు విశ్వవిద్యాలయ నిర్మాత ఎన్ టి రామారావు వేదికపై సాహితీ సదస్సులు జరిగాయి. తొలుత మహాసభలను మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు ప్రారంభించి మాట్లాడారు. భాష పరిరక్షణ ప్రజా ఉద్యమంగా రూపుదాల్చాలని, మన ఇంటి నుండే ఇది ప్రారంభంకావాలని కోరారు. అనంతరం యూనివర్శిటీ ఆఫ్ సిలికానాంధ్ర వారి 'కోటి మాటల కోట' తెలుగు పదాల పుస్తకాన్ని వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ప్రారంభ సభకు అధ్యక్షత వహించిన ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ మనది భాషా ప్రయోక్త రాష్ట్రమని, చదువు, పాలనల్లో తెలుగుకు అగ్రస్థానం ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో అతిథులుగా సరస్వతీ సమ్మాన్ పురస్కారం గ్రహీత ఆచార్య కొలకలూరి ఇనాక్, సిలికానాంధ్ర వ్యవస్థాపకులు కూచిబొట్ల ఆనంద్, సిద్ధార్ధ అకాడమి అధ్యక్షులు డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు, పాల్గొన్నారు. అనంతరం ' 'అంతర్జాలంలో తెలుగు' అనే అంశంపై సదస్సు జరిగింది. అతిథులుగా అమెరికాకు చెందిన విద్యాసాగర్ అనిసింగరాజు మాట్లాడుతూ తెలుగుభాషను ప్రతి ఒక్కరూ నేర్చుకునే విధంగా సాంకేతికను జోడించి ఇంటర్నెట్ ద్వారా అందించడం ద్వారా ప్రతి ఒక్కరూ భాషను నేర్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమానికి కూచిబొట్ల ఆనంద్ అధ్యక్షత వహించారు. మధ్యాహ్నం 2 గంటలకు 'కుదురాట కొత్త వెలుగు'పై అద్భుతావధానం జరిగింది. యువ అవధానులు డాక్టర్ రాంభట్ల పార్వతీశ్వర శర్మ, తాతా సందీప్ శర్మ, గన్నవరం లలితాదిత్య, నల్లాన్ చక్రవర్తుల సాహిత్, ఉప్పలధియం భరత్ శర్మ పాల్గొని అవధాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం జరిగిన తెలుగు వెలుగుల సభకు ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు పూర్వ (మిగతా 6లో)

పథకాల అమల్లో సంచార జాతులకు ప్రాధాన్యత

మానవ హక్కుల కమిషన్ బోర్డు సభ్యులు నరసింహ



ప్రజాశక్తి-విజయవాడ: ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో సంచార జాతులు, వెనుకబడిన కులాలకు ప్రాధాన్యత నివ్వాలని జాతీయ ఎస్సీ ఎస్టీ బీసీ మానవ హక్కుల కమిషన్ బోర్డు సభ్యులు టి. నరసింహ సూచించారు.నగరంలోని జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జాతీయ ఎస్సీ ఎస్టీ బీసీ మానవ హక్కుల కమిషన్ బోర్డ్ సభ్యులు టి నరసింహ జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సభ్యులు నరసింహ మాట్లాడుతూ వెనుకబడిన కమ్యూనిటీలో ఉన్న డీ నోటిఫైడ్ ట్రైబ్స్ (డిఎన్ టి) లను గుర్తించి గణన జరగాలని కోరారు. ఆయా వర్గాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివద్ధి పథకాల లబ్ధి చేకూర్చాలన్నారు. డీనోటిఫైడ్, సంచార ,ఉపసంచార తెగలకు కేంద్ర జాతీయ కమిషన్ (ఎన్ఎస్ డిఎన్ టి) ఏర్పాటు చేసిందన్నారు. యాంత్రోపాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా, నీతి అయోగ్ లు డిఎన్ టి కమ్యూనిటీలను గుర్తించి వారిని ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ భాగాల్లో చేర్చేందుకు అవసరమైన సర్వే నిర్వహిస్తోందన్నారు. సంచార జాతుల అభివద్ధి సంక్షేమానికి, విద్యా బోధనకు తీసుకోవలసిన చర్యలపై జాతీయ ఎస్సీ ఎస్టీ బీసీ మానవ హక్కుల కమిషన్ బోర్డు సభ్యులు టి నరసింహ జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్‌తో చర్చించారు.

దుర్గమ్మ సన్నిధిలో ప్రముఖులు



హరిజవహర్‌లాల్ కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ డాక్టర్ హరి జవహర్‌లాల్, సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామసుబ్రహ్మణ్యన్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్‌మిశ్రా కుటుంబ సభ్యులు శుక్రవారం సందర్శించారు. వారికి ఆలయ మర్యాదలతో ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. అమ్మవారి పంచహారతుల సేవలో కమిషనర్ పాల్గొన్నారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

సుపరిపాలనతో అన్ని రంగాల్లో అభివృద్ధి

విశ్రాంత ఐఎఎస్ అధికారి బి.లక్ష్మీకాంతం



మాట్లాడుతున్న లక్ష్మీకాంతం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

2047 నాటికి దేశంలోని 780 జిల్లాలను అన్ని రంగాల్లో మొదటి స్థానంలోకి తీసుకెళ్లటమే సుపరిపాలన (గుడ్ గవర్నెన్స్) ముఖ్య ఉద్దేశ్యమని విశ్రాంత ఐఎఎస్ అధికారి బి.లక్ష్మీకాంతం అన్నారు. గుడ్ గవర్నెన్స్ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాలులో జిల్లాస్థాయి వర్క్ షాప్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బి.లక్ష్మీకాంతం మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా చేపట్టిన ఆజాదీ కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా సుపరిపాలన అంశంలో గ్రీవెన్స్ పరిష్కారంపై దృష్టి సారించి ప్రజలకు చేరువగా సిటిజన్ ఫెస్ట్‌ను ముందుకు తీసుకెళ్లాలన్నారు. భారత పరిపాలనా సంస్కరణలు పబ్లిక్ గ్రీవెన్స్ సెస్ డిపార్ట్మెంట్ ద్వారా సీపీ గ్రామ్స్ పోర్టలు తయారు చేసి దానిని కామన్ సర్వీస్ సెంటర్‌తో అనుసంధానం చేశారన్నారు. జనరంజకమైన పాలన అందించడానికి, ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువ చేయడానికి ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ) వంటి ఆధునిక సాంకేతిక విధానాలను జోడించడం ద్వారా ప్రజలకు న్యాయం చేసిన వారమవుతామన్నారు. కృష్ణాజిల్లాలో రాబోయే 25 ఏళ్లల్లో ప్రాథమిక, వ్యవసాయ, పారిశ్రామిక రంగంలో మరింత అభివృద్ధి సాధించడం ద్వారా జిల్లా జీడీపీ పెరుగుతుందన్నారు. తద్వారా తలసరి ఆదాయం అధికమవుతుందన్నారు. ప్రాథమిక, మాధ్యమిక సేవల రంగాల్లో సవాళ్లు గుర్తించి 2047 నాటికి టూరిజం రంగాన్ని ప్రోత్సహిస్తే జిల్లా మరింత అభివద్ధి సాధిస్తుందన్నారు. కలెక్టర్ పి.రంజిత్ బాషా, దిశ నోడల్ అధికారి, డిఎస్‌పి రాజీవ్ కుమార్ డిఆర్ డిఎ పీడీ పిఎస్ఆర్ ప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ ఇన్చార్జి జి.వి. సూర్యనారాయణ, ముడా వీసీ శివ నారాయణ రెడ్డి, డిఇఒ తాహెరా సుల్తానా, సిపిఒ వై.శ్రీలత, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కైకాల మృతితో విషాదం

- కృష్ణాజిల్లాతో విడదీయలేని అనుబంధం
- స్వగ్రామం కౌతవరం
- మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులుగా సేవలు



కైకాల బంధువులు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి, గుడ్లవల్లేరు

కృష్ణాజిల్లా మచిలీపట్నం మాజీ పార్లమెంట్ సభ్యులు, ప్రముఖ సినీనటులు కైకాల సత్యనారాయణరావు మృతి జిల్లా ప్రజల్లో తీవ్ర విషాధాన్ని నింపింది. సినీనటునిగా ప్రేక్షకులను అలరించిన ఆయనకు జిల్లాతో విడదీయలేని అనుబంధం కలిగి ఉన్నారు. గుడ్లవల్లేరు మండలం కౌతవరం గ్రామంలో కైలే లక్ష్మీనారాయణ, నాగేశ్వరమ్మ దంపతులకు 1935 జులై 25వ తేదీన సత్యనారాయణ జన్మించారు. ప్రాథమిక, ప్రాథమికోన్నతన విద్య గుడివాడ, విజయవాడల్లో పూర్తిచేశారు. గుడివాడ కళాశాల నుంచి పట్టభద్రులయ్యారు. చదువుకునే రోజుల నుంచి నాటకాల పట్ల ఆసక్తి ఉన్న కైకాల ఆ తర్వాత సినీరంగ ప్రవేశం చేసి విభిన్న పాత్రలు ధరించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. ఈ క్రమంలోనే కీర్తి శేషులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌తో ఉన్న సాన్నిహిత్యం కారణంగా కైకాల సత్యనారాయణ తెలుగుదేశం పార్టీలో చేరారు. 1996లో మచిలీపట్నం లోక్‌సభ స్థానం నుంచి ఆయన పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో ఆయన తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్‌కు చెందిన పెద రెడ్డయ్యపై దాదాపు 81 వేలకుపైగా ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఆ తర్వాత 1998 మధ్యంతర ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కావూరి సాంబశివరావు చేతిలో ఓటమి పాలయ్యారు. అప్పటి నుంచి ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఇటు రాజకీయాలు, చిత్రపరిశ్రమలో వివాదాల్లో తలదూర్చలేదు. అజాత శత్రువుగా అందరి మన్ననలు అందుకున్నారు. స్వగ్రామం కౌతవరంలో ఆయన వితరణగా ఇచ్చిన నాలుగు సెంట్లు స్థలంలో అప్పటి ప్రభుత్వం కైకాల పేరుతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించింది. కౌతవరం చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చింది. నాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు కైకాల సత్యనారాయణ కళా మందిరాన్ని గుడివాడ పాత మున్సిపల్ కార్యాలయం వెనుక ఖాళీ స్థలంలో నిర్మించారు. ఈ భవన నిర్మాణానికి లక్షలాది రూపాయలు కైకాల విరాళంగా అందించారు. ఇంతటి అనుబంధం ఉన్న ఆయన మృతి చెందారన్న వార్తను బంధు మిత్రులు జీర్ణించుకోలేకపోతున్నారు. కడసారి ఆయన భౌతికఖాయాన్ని చూసుకునేందుకు కౌతవరం గ్రామంలోని ఆయన బంధువులు, చిన్ననాటి మిత్రులు హైదరాబాద్‌కు తరలి వెళ్లారు.

నందిగామలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ : నందిగామలో ట్రాఫిక్ సమస్యను నివారించేందుకే ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసినట్లు ఎన్టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు. నందిగామ పట్టణ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ క్రాంతి రానా టాటా, నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు , ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ జగన్ మోహన్ రావు మాట్లాడుతూ నందిగామ పట్టణంలో, జాతీయ రహదారి పై ట్రాఫిక్ రద్దీ తీవ్రమవడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు పోలీస్ స్టేషన్ ఏర్పాటుపై పలుమార్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దృష్టికి తీసుకువెళ్లటంతో సానుకూలంగా స్పందించిన ఆయన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను మంజూరు చేశారని తెలిపారు. రద్దీ ప్రదేశాలలో ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ మేరీ ప్రశాంతి , ఏసీపి జి. నాగేశ్వర్ రెడ్డి , సిఐలు సతీష్ , నాగేంద్రబాబు , ఎస్సైలు , నగర పంచాయతీ కమిషనర్ డాక్టర్ ఎస్. జయరాం పాల్గొన్నారు .



సమస్యలు పరిష్కరించాలని రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల వినతి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ విజయవాడ రాయనపాడు వ్యాగన్‌వర్క్‌షాపు వచ్చిన సందర్భంగా రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఎపి కమిటీ ద్వారా దక్షిణ మధ్య రైల్వేజోన్‌లో నున్న విజయవాడ గుంతకల్ గుంటూరు డివిజన్లలో పనిచేస్తున్న రైల్వే కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. రైల్వే కాంట్రాక్టు కార్మికులకు ప్రభుత్వ జీవో రేటు ప్రకారం కనీస వేతనాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కాంట్రాక్టర్స్ మారినా కార్మికులను ఎవ్వరినిఇ తొలగించరాదని, అపాయింట్‌మెంట్ లెటర్లు పిఎఫ్ ఇఎస్‌ఐ సెలవులు బోనస్ తదితర చట్టపరంగా కల్పించాలని కోరారు. విజయవాడ రైల్వేస్టేషన్‌లో అక్రమంగా చట్టవిరుద్ధంగా తొలగించిన కార్మికురాలు వై ఆదిలక్ష్మీ మరొక ఇద్దరు కార్మికులను వెంటనే డ్యూటీలోకి తీసుకోవడానికి ఆర్డర్స్ జారీ చేయాలని డిమాండ్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో రై ల్వే కాంట్రాక్టు వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఎపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వివిఎల్‌నరసింహులు సిఐటియు ఇబ్రహీంపట్నం నాయకులు ఎం మహేష్ వినతి పత్రాన్ని అందజేశారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి-మైలవరం : మైలవరంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉమ్మడి కృష్ణాజిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు 8వ తరగతి విద్యార్థులకు శుక్రవారం ట్యాబ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఇది డిజిటల్ విద్యా విప్లవానికి నాంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-రెడ్డిగూడెం : రెడ్డిగూడెంలోని స్థానిక హైస్కూలులో శుక్రవారం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు, జెడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : జగ్గయ్యపేట మండలంలోని గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం నందు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ బి వెంకటసుబ్బయ్య అధ్యక్షతన శుక్రవారం జాతీయ రైతు దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే వివిధ రకాలైన పథకాలను, జాతీయ రైతు దినోత్సవం జరుపుకునే ఆవశ్యకతను వివరించారు. స్వర్గీయ చౌదరి చరణ్ సింగ్ జన్మదినోత్సవాన్ని పుష్కరించుకొని విద్యార్థులు, రైతులు, సిబ్బంది సమక్షంలో చరణ్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వ్యవసాయంలో కృషి చేసినందుకు ఉత్తమ రైతులైన చెన్నకేశవులు, సయ్యద్, నాగుల మేర, రాంబాబు లను ఘనంగా సన్మానించారు. సేద్య విభాగం శాస్త్రవేత్త డాక్టర్ పి ఎస్ శివప్రసాద్, సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ రాజశేఖర్, శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకటరెడ్డి, ఎం రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు పెండింగ్ జీతాలు జమ

ప్రజాశక్తి-విజయవాడ

రాజధాని పారిశుధ్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు గురువారం నాడు చేపట్టిన చలో విజయవాడ సిఆర్డిఏ కార్యాలయం ముట్టడి సందర్భంగా సిఆర్‌డిఏ అధికారులు హామీ ఇచ్చిన విధంగా రాజధాని 29 గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల కు రెండు నెలల పెండింగ్ జీతాలను శుక్రవారం ఏజెన్సీ ద్వారా వారి అకౌంట్లో జమ చేసినట్లుగా రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం రవి, అధ్యక్షులు చెరుకూరి సుశీల, కార్యదర్శి రాచూరి వేణు, సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు తుళ్లూరులో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఐక్యంగా పోరాడి క్రిస్మస్ పండక్కు ముందే జీతాలు సాధించుకున్న కార్మికులకు పారిశుధ్య కార్మిక సంఘం తరఫున అభినందనలు తెలిపారు. జనవరి నుండి రాజధాని పారిశుధ్య కార్మికులకు పని గ్యారెంటీ ఉన్నట్లుగా సి ఆర్ డి ఏ అధికారులు ప్రకటించాలని వారు కోరారు. కార్మికులకు జనవరి నుండి పని కొనసాగించే విషయంలో ప్రభుత్వం, సిఆర్‌డిఏ అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించాలని, లేనట్లయితే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఏపీ సెక్రటేరియట్ వద్ద నిరసనలు చేపడతామని వారు హెచ్చరించారు. కార్మికులు పని గ్యారంటీ కోసం చేసే ఆందోళనకు రాజధాని గ్రామాల లోని ప్రజలు, పెద్దలు మద్దతు తెలపాలని వారు కోరారు.

ఆటో మాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్

ఇంటి వద్ద ఉంచిన ఆటో మాయమైందని ఆటో డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. కొత్తపేట, నెహ్రూబొమ్మ సెంటర్, బాలాజీ టీ స్టాల్ ఎదురు సందులో నేతుల సురేష్ కుటుంబం నివాసం ఉంటున్నారు. సురేష్ ఆటోను అద్దెకు తీసుకుని నడుపుతున్నాడు. ఈనెల 22వ తేదీ రాత్రి 10.30 గంటలకు ఆటోను నెహ్రూబొమ్మ సెంటర్‌లో పెట్టి తాళం వేశాడు. తిరిగి మరల 23వ తేదీ ఉదయం 5 గంటలకు కిరాయిలకు వెళ్లేందుకు చూడగా ఆటో కనిపించలేదు. అన్నిచోట్ల వెతికినా కనిపించకపోవటంతో సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు కేసు నమోదుచేసి విచారణ చేపట్టారు.

వినియోగదారుల

రక్షణ చట్టంపై అవగాహన

ప్రజాశక్తి -తిరువూరు : స్థానిక శ్రీవాహిని ఇంజినీరింగ్ కళాశాలలో అఖిలభారత వినియోగదారుల రక్షణ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం 2019 వినియోగదారుల రక్షణ చట్టంపై విద్యా ర్థులకు అవగా హన సదస్సు నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా హాజరైన సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు కాట్రగడ్డ సురేష్ మా ట్లాడుతూ వినియోగదారుడు వస్తువు లను దేశంలో ఎక్కడ కొనుగోలు చేసి నప్పటికీ ఆవస్తు సేవలలో లోపాలు ఉంటే వినియోగదారుడు తమ నివాస ప్రాంతం నుండి ఫిర్యా దులు చేసుకునే అవకాశం వినియోగదారుల చట్టం- 2019 కల్పిస్తుందన్నారు. అలాగే విని యోగదారులు కమిషన్లలో ఫిర్యాదులు చేయాలి అంటే 2023 ఏప్రిల్ నుండి ఆన్లైన్లో మాత్రమే చేసే విధంగా కొత్త చట్టంలో మార్గదర్శకాలు జారీ చేశారని పేర్కొన్నారు. రాష్ట్ర ఏఐసిపిఓ సభ్యురాలు రావి శోభారాణి, కళాశాల చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు పాల్గొ న్నారు.

గడపగడపకూ మనప్రభుత్వం

ప్రజాశక్తి-నందిగామ: మండలంలోని కమ్మవారిపాలెం గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో భాగంగా శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల క్యాలెండర్ ను అందజేస్తూ ప్రభుత్వ పనితీరును వివరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు.గ్రామ సర్పంచ్ పెంటమాల నిర్మల, రాజేంద్ర, మాజీ సర్పంచ్ వేల్పుల కిషోర్, చంద్ర కోటేశ్వరరావు, జంపాని సుబ్బారావు పాల్గొన్నారు.

రైల్వేలో అటెండర్ పోస్టులు ఇప్పిస్తానని

రూ. 14 లక్షలకు టోకరా

ప్రజాశక్తి - భవానీపురం : రైల్వేలో అటెండర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఇప్పిస్తానంటూ ఓ వ్యక్తి రూ. 14 లక్షలకు టోకరా వేసిన సంఘటనపై భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లి గ్రామంలోని సిఎస్ఐ చర్చి వద్ద కొండా గోపాలరావు కుటుంబం నివాసం వుంటున్నారు. గోపాలరావు పదవ తరగతి చదివాడు. గొల్లపూడిలోని నారాయణ బాయిస్ కాలేజీ దగ్గర గోదావరి (బ్లాక్) అపార్ట్‌మెంట్‌లో 2019 సంవత్సరంలో గోపాలరావు పెయింటర్‌గా పనిచేస్తున్నప్పుడు, రైల్వే డీఆర్‌ఎం ఆఫీసులో పనిచేసే కోటా అరుణ్ కుమార్ అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. రైల్వేలో ఎనిమిది అటెండర్ పోస్టులు ఖాళీగా వున్నాయని, ఒక్కొక్కరికి రూ. 2 లక్షలు కట్టాలని నమ్మించి, జాబ్‌లో జాయిన్ చేయించి, మెడికల్ చేయించే వరకూ పూర్తి బాధ్యత తీసుకుంటానని కోటా అరుణ్ కుమార్ పెయింటర్ గోపాలరావును నమ్మించాడు. దీంతో గోపాలరావు, శేఖ రాంబాబు, గరికపాటి రవి, గంజి సాయిరామ్, వేల్పుల సుధీర్, మందపాటి సతీష్ కుమార్, చెవల వెంకటేశ్వరరావు, కొండా హరీష్‌లు అందరూ కలిసి 2020 ఫిబ్రవరి 26న గొల్లపూడిలో మొత్తం రూ. 14 లక్షలు ఇచ్చారు. అప్పటినుంచి ఉద్యోగాలు ఇప్పించకుండా మోసగించిన కోటా అరుణ్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలని కొండా గోపాలరావు శుక్రవారం భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదుచేసి విచారణ చేపట్టారు.

వయోపరిమితి మరో

మూడేళ్లు పెంచాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-విజయవాడ : డివైఎఫ్ఐ, ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ పోరాట సమితి పోరాటం ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సై, పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులకు వయోపరిమితి రెండు సంవత్సరాలు పెంచుతున్నట్లు ప్రకటించడం పట్ల డివైఎఫ్ఐ జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.కృష్ణ, ఎన్.నాగేశ్వరరావు ఒక ప్రకటన విడుదల చేశారు. గత నాలుగేళ్లుగా పోలీస్ ఉద్యోగం కోసం సిద్ధం అవుతున్న నిరుద్యోగ యువతకు తమకు న్యాయం చేయాలని రోడ్డుమీదకు వచ్చి పోరాడాల్సి వచ్చిందని తెలిపారు. డివైఎఫ్ఐ నోటిఫికేషన్ వెలువడిన రోజు నుంచి అనేక రూపాల్లో ఆందోళనలు నిర్వహించి ఒదని రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసనలు చేసి చివరకు ఛలో డీజీపీ కార్యాలయం ముట్టడికి వచ్చిన డివైఎఫ్ఐ నాయకుల పై, నిరుద్యోగుల పై అక్రమ కేసులు బనాయించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది మంది నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకొని తక్షణమే వయోపరిమితిని మరో మూడేళ్లకు, పరీక్ష గడువును మరో నెలకు పెంచాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



ఎన్ఎస్ఎం పబ్లిక్ స్కూల్లో...



ఎన్‌టిటిపిఎస్‌లో...

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నగరంలోని ఎన్ఎస్ఎం పబ్లిక్ స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకల సంబరాలు అంబరాన్నంటాయి. శుక్రవారం పాఠశాల ఆవరణలో క్రిస్టస్ పర్వదినం సందర్భంగా ముందస్తు వేడుకలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అతిథుల మధ్య నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ బ్రదర్ రాయప్పరెడ్డి మాట్లాడుతూ యేసు ప్రభువు మానవాళికి అందించిన శాంతి సందేశాలను గురించి విద్యార్థులకు తెలియచేశారు. పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ మాంట్‌ఫోర్ట్ మాట్లాడలుతూ అందరూ క్షమాగుణం, సేవాభావం, మానవత్వం కలిగి ఉండా లన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుండి ఇటువంటి మంచి లక్షణాలు పెంపొందించు కోవాలన్నారు. ఒకరినొకరు సహాయం చేసుకోవాలన్నారు. క్రిస్టస్ సందర్భంగా జీసస్ జననం, విశిష్టతను తెలియచేసే నాటకం, బైబిలు పఠనం, జీవన్ గీతాలాపన, చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ బాలా రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు. రెడ్ ఎఫ్ఎంలో వేడుకలు....: క్రిస్టస్ పర్వదినం సందర్భంగా నగరంలోని రెడ్ ఎఫ్ఎంలో క్రిస్టస్ వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా రెడ్ ఎఫ్ఎం నూతన రేడియో జాకీలు సీక్రెట్‌శాంటాలుగా మారి చిన్న పిల్లలకు క్రిస్టస్ కేకులు, చాక్లెట్లను అందచేశారు. ఈకార్యక్రమంలో ఆర్‌జె అనన్య, ఆర్‌జె ఇన్నార్ స్వీటీ తమ ఆనందాన్ని పంచుకుంటూ వేడుకల్లో పాల్గొన్నారు. ఆర్జేతో పాటు ఆర్య కూడా పాల్గొన్నారు. ప్రజాశక్తి -తిరువూరు : తిరువూరు ఐడియాస్ సేవా సంస్థలో శుక్రవారం సెమీ క్రిస్టస్ వేడుకలు ఘ నంగా జరిగాయి. క్రీస్తు ఈలోకంలో ఎటువంటి శ్రమలు అనుభవించారో గుర్తుచేసు కుంటూ క్రీస్తు పుట్టుక గురించి ఫాదర్ సురేష్ వివరించారు. పండుగ సందర్భంగా స్థానిక మధిర రోడ్, రాజుపేట పిల్లలకు, ఐడియాస్ బాలలకు సుమా రు 100 మందికి అన్నదానం నిర్వహించి నూతన వస్త్రాలు అందించారు. ఈకార్యక్రమంలో ఐడియాస్ కార్యదర్శి అవ్వారి మేరి రాణి, ఐడియాస్ మేనేజర్ అంత య్య, ఐడియాస్ డైరెక్టర్ శౌరీ, ఐడియాస్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : డాక్టర్ నార్లతాతారావు విద్యుత్ కేంద్రం లోని నాలుగో దశ పరిపాలన భవనంలో ప్రీ క్రిస్టస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అంతర్జాతీయ సువార్తీకులు రెవ రెండ్ డాక్టర్ యల్లమెల్లి రాజేంద్రకుమార్ క్రీస్తు జన్మదిన ప్రాముఖ్యతను గూర్చి వివరించారు. ముఖ్య అతిథులుగా హాజరైన చీఫ్ ఇంజనీర్లు అశోక్‌కుమార్‌రెడ్డి, పి నవీన్‌గౌత్‌మలు క్రిస్టస్ కేక్‌ను కట్ చేసి ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రిస్టియన్ పవర్ ఎంప్లాయిస్ రూపొందించిన నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సూపరింటెండింగ్ ఇంజనీర్లు కె జవహర్ సి హెచ్ వి రమణమూర్తి పి అనురాధ ఏడిఈ లింగన్న పాల్గొన్నారు. ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు గ్రామంలో న్యూ హోప్ చర్చి నందు సెమీ క్రిస్టమస్ వేడుకలు గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. చిల్లకల్లు ఎస్ఐ చినబాబు ఆధ్వర్యంలో మిత్రులు, ఆప్తులు, పరిచయస్తులు, వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని లిటిల్ ఏంజెల్స్ స్కూల్ లో శుక్రవారం సెమీ క్రిస్టస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని విజ్ఞాన్ హై స్కూల్ లో కూడా వేడుకలు నిర్వహించారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
శనివారం 24 డిసెంబర్ 2022

గృహాల్లో మౌలిక వసతులు వేగవంతం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో టిడ్కో గృహ సముదాయాలలో మౌలిక వసతుల అభివృద్ధి వేగవంతం చేసి డైలీ రిపోర్టులు సమర్పించాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. జిల్లాలో టెడ్కో గృహ నిర్మాణాలు, మౌలిక వసతుల అభివృద్ధిపై శుక్రవారం కలెక్టర్ బంగ్లాలో జిల్లా కలెక్టర్ జేసీ డా. అపరాజిత సింగ్తో కలసి సమీక్షించారు. గుడివాడ మండలం మల్లాయి పాలెంలో టిడ్కో గృహ సముదాయంలో ఇళ్ల కేటాయించిన లబ్దిదారులలో 7,328 మందికి రూ.262.51 కోట్లు బ్యాంకు రుణాలు అవసరం కాగా, ఇప్పటి వరకు 5,077 మందికి 142 కోట్ల రూపాయలు బ్యాంకు రుణాలు మంజూరు కాగా, మిగతా 1637 మందికి రుణాల మంజూరు వేగవంతం గావించాలన్నారు. బ్యాంకు రుణాల మంజూరు ప్రగతి రోజువారీ నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించి ఓవరాల్ రూ.47.26 కోట్లతో చేపట్టిన బీటీ అప్రోచ్ రోడ్ల పనులు, సీసీ రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు, వాటర్ సప్లయ్ మెయిన్స్ పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో గుడివాడ ఆర్డీఓ పద్మావతి, టిడ్కో పీడీ, చిన్నోడు, గుడివాడ మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, మెప్మా పీడీ విశాలక్షి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

పీవీ నరసింహారావుకు ఘన నివాళి


పీవీ నరసింహారావుకు నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా)

బహుభాషా కోవిదుడు, ఆర్థిక సంస్కరణల రూపశిల్పి, మన తొలి తెలుగు ఏకైక ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు అని మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ రావు కొనియాడారు. పీవీ నరసింహారావు 18వ వర్ధంతి సందర్భంగా మచిలీపట్నం నగర కార్పొరేషన్ మున్సిపల్ ప్రధాన పార్కు పక్కన గల స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కాంస్య విగ్రహానికి బ్రాహ్మణ సంఘం నాయకుడు పి.వి. ఫణి కుమార్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ రావు, పలువురు పట్టణ ప్రముఖులు, పలు సంఘాల నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ప్రపంచ ఆర్థిక సంక్షోభ సమయాన, చక్కని రీతిలో, భారతీయ మేధాశక్తిని చూపిన ధీశాలి అని గుర్తు చేశారు. విశ్వ సాంకేతిక, వైజ్ఞానిక, విద్యా, సాంస్కృతిక, ఆర్థిక సంస్కరణల రూప శిల్పిగా స్థానం సంపాదించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొనకళ్ళ జగన్నాథరావు (బుల్లయ్య), తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి, గొర్రెపాటి గోపీచంద్, తెలుగు రైతు మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షుడు గోపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



నాణ్యమైన డిజిటల్ విద్య ప్రభుత్వ లక్ష్యం : ఎంపిపి

ప్రజాశక్తి-గన్నవరం : అందరికీ సమానమైన నైపుణ్యంతో కూడిన నాణ్యమైన డిజిటల్ విద్యను విద్యార్థులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ అనగాని రవి అన్నారు. శుక్రవారం గన్నవరం బాలిక ఉన్నత పాఠశాలలో గన్నవరం, దావాజీగూడెం, గొల్లనపల్లి హైస్కూల్లోని 8వ తరగతుల విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో చదువుతున్న విద్యార్థుల భవితకు భరోసా కల్పిస్తున్నట్లు చెప్పారు. పేద విద్యార్థులకు నాణ్యమైన డిజిటల్ విద్య అందించాలనే ఉక్కు సంకల్పంతో జగన్ నూతన నిర్ణయాలు తీసుకుం టున్నారని కొనియాడారు. వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి గౌసాని, గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య పాల్గొన్నారు.

వయోపరిమితి సడలింపుపై హర్షం

ప్రజాశక్తి-చల్లపల్లి :
డివైఎఫ్ఐ, ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ పోరాట సమితి పోరాటం ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సై, పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులకు వయో పరిమితి రెండు సంవత్సరాలు పెంచు తున్నట్లు ప్రకటించడం పట్ల డివైఎఫ్ఐ కృష్ణాజిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు డివైఎఫ్ఐ కృష్ణాజిల్లా కన్వీనర్ బాజీ బాబు తెల్లాకు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంవత్సరాల తర్వాత పోలీసు శాఖలో నోటిఫికేషన్ విడుదల చేసిందని ఇందులో ఎటువంటి వయోపరిమితి పెంచలేదని తెలిపారు. గత నాలుగేళ్లుగా పోలీసు ఉద్యోగం కోసం సిద్ధం అవుతున్న నిరుద్యోగ యువతకు తమకు న్యాయం చేయాలని రోడ్డుమీదకు వచ్చి పోరాడాల్సి వచ్చిందని తెలిపారు. డివైఎఫ్ఐ నోటిఫికేషన్ వెలువడిన రోజు నుంచి అనేక రూపాల్లో ఆందోళనలు నిర్వహించిందని ఛలో డీజీపీ కార్యాలయం ముట్టడికి వచ్చిన డివైఎఫ్ఐ నాయకులపై, నిరుద్యోగులపై అక్రమ కేసులు బనాయించారని తెలిపారు. ప్రభుత్వం పెంచిన రెండేళ్ల ఏమాత్రం సరిపోదని మరో మూడేళ్ల పెంచాలని డిమాండ్ చేశారు.



కొమ్మారెడ్డి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-బంటుమిల్లి

ఈనెల 17, 18 తేదీలలో శ్రీనివాస స్పోర్ట్స్ ఇండియన్ స్పోర్ట్స్ ఫౌండేషన్ చాంపియన్ షిప్ 2022 తిరుపతి శ్రీని వాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన కరాటే పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ సాధించారని కొమ్మారెడ్డి పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ తెలిపారు. ఈ పోటీల్లో సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. అందులో తమ పాఠశాల విద్యార్థులు షణ్ముఖ అంజని, బి చాతుర్య లాస్య, హేమశ్రీ, కె ధాత్రిక మెడల్స్ సాధించారన్నారు. గెలుపొందిన విద్యార్థులను పాఠశాల కోచ్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వరరావు, విద్యార్థిని విద్యార్థులు అభినందించారు



సర్వేతో భూవివాదాలకు స్వస్తి

ప్రజాశక్తి-గన్నవరం : భూ వివాదాలకు స్వస్తి పలికేందుకు ప్రభుత్వం డ్రోన్ సర్వే చేస్తుందని గోపవరపుగూడెం సర్పంచ్ నల్లూరు వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మం డలంలోని గోపవరపుగూడెంలో విఆర్వో చందన శ్రీనివాస్ ఆధ్వర్యంలో డ్రోన్ సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులు శ్రేయస్సు కోసమే సర్వే జరుగుతుం దన్నారు. శాశ్వత భూ హక్కు- భూ రక్షణ ఉంటుందన్నారు. గ్రామకంఠాల సర్వే రికార్డులు, భూ తగాదాలు నివారించేందుకు చర్యలు చేపట్టి ఒదన్నారు. 1493 ఎకరాల్లో సర్వే జరుగుతుందన్నారు. ఉపసర్పంచ్ దొండపాటి నిర్మల, రైతులు గొట్టుముక్కల దుర్గా ప్రసాద్, దుగ్గిరాల సుబ్బారావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు యనమదల మాధవరావు, పంచాయితీ కార్యదర్శి శ్రీను వనేష్, సచివాలయం సెక్రటరీ జోసఫ్ తంబి తదితరులు పాల్గొన్నారు.



పలుచోట్ల సెమీక్రిస్మస్ సంబరాలు


ఉయ్యూరులో...


బంటుమిల్లిలో...


హనుమాన్‌జంక్షన్‌లో...

ప్రజాశక్తి-చల్లపల్లి : స్థానిక విజయ క్రాంతి జూనియర్ కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి మార్గమును అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రాజారత్నం, కరస్పాం డెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపాల్ దుట్టా శివరామ ప్రసాద్ ఐవిఎం ప్రతినిధులు వేములపల్లి రోజా పాల్గొన్నారు.

అలాగే ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిరుపేదలకు చేయూతనివ్వటం స్ఫూర్తి దాయకమని చల్లపల్లి ఎంపీపీ కోట విజయ రాధిక పేర్కొన్నారు. చల్లపల్లి మండలం పురిటిగడ్డ ఐవీఎం డైరెక్టర్ డా.వేములపల్లి సురేష్ దాతత్వంతో చల్లపల్లిలోని నిరుపేదలకు నిత్యావసర సరుకులు, క్రిస్మస్ సందర్భంగా కుటుంబంలోని భార్యాభర్తలకు నూతన దుస్తులు, రగ్గులను శుక్రవారం పంపిణీ చేశారు. ఎంపీపీ విజయ రాధిక మాట్లాడారు. ఐవీఎం ట్రస్టీలు వేములపల్లి రోజా, స్వితిన్ రాస్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక కోమలా థియేటర్ సమీపం, ప్రభుత్వాసుపత్రి ఆసుపత్రి వెనుక నివసించే 80 నిరుపేద కుటుంబాలకు సరుకులు, చీరలు, లుంగీలు, టవళ్లు, ఫ్యాంటు..షర్టులను అందచేశారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని నూతన వస్త్రాలు, చలిని తట్టుకునేలా రగ్గులు పంపిణీ చేసిన ఐవీఎం సురేష్ దంపతులకు పేదలు కతజ్ఞతలు తెలిపారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** ఉయ్యూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా హోప్ హాస్పటల్ అధినేత డాక్టర్ ఎం.జాన్ డేవిడ్ ముఖ్యఅతిథిగా హాజరై క్రిస్మస్ సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి శ్రీ సిహెచ్ కిషోర్ కుమార్, బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది టి.చంటిబాబు, సదర్ల ప్రసాదరావు, సుదర్శన రావు, వసుధారాణి, సురేష్ ధనలక్ష్మి పాల్గొన్నారు.

అలాగే ఉయ్యూరు విఆర్‌కెయమ్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు పూర్వ విద్యార్థులు ఆధ్వర్యంలో పస్తుత విద్యార్థులు, ఉపాధ్యాయులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు వై.వెంకటేశ్వర రావు అధ్యక్షతన వేడుకలులో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇటీవల జరిగిన పరీక్షలలో ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఉత్తమ ఫలితాలు సాధించినవిద్యార్థులకు, సైన్స్ ఫెయిర్లో డిస్టిక్ లెవెల్లో సెలెక్ట్ అయిన 30 మందికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు , వి.వి.రాజేష్ కుమార్, పినమాల నాగ కుమార్ ,తోట శ్రీనివాసరావు, పెన్నేరు శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ :** బాపులపాడులోని సిద్దార్ధ విద్యాలయాల్లో సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వీరమాచినేని ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రేమ, క్షమాపణ, దయ,ఈ మూడు క్రీస్తు మార్గములో ముఖ్య అంశాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇంఛార్జి శ్రీదేవి, పాస్టర్ రాజేష్, టీచర్ రమాదేవి శ్రుతి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటుమిల్లి మండలంలో స్థానిక సెయింట్ జాన్స్ పాఠశాల ఆవరణలో శక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించినారు. తొలుత డైరక్టర్ సాబు జాన్, జాన్సీ మేడమ్ క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేశారు. విద్యార్థులు విచిత్ర వేషధారణలతో చేసిన డాన్సు, స్కిట్లు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆనంద్, స్టీవెన్, విక్టర్, రమేష్, సాంబయ్య పాల్గొన్నారు.

డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో 5కె రన్ విజయవంతం

ప్రజాశక్తి-నందిగామ : క్రీస్మస్ పండుగ పురస్కరించుకుని డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నందిగామలో 5కె రన్ నిర్వహించారు. నందిగామ ఎసిపి జి.నాగేశ్వరరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని 5కె రన్ ను డివైఎఫ్‌ఐ జెండాను ఊపి ప్రారంభించారు. 5 కె రన్ కు క్రీడాకారుల నుండి మంచి స్పందన లభించింది. ఎసిపి నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ యువత మాదక మత్తు పదర్థాలకు అలవాటు పడకుండా క్రీడల వైపు ఆసక్తి చూపాలని కోరారు. నందిగామ ఎసిపి కార్యాలయం నుండి మాగల్లు శ్రీ విద్యా పాఠశాల వరకు మధిర రహదారి పై 5 కి.మీ.వరకు క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని 5 కె రన్ చేశారు. విజేతలకు నందిగామ గాంధీ సెంటర్లో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు రామన్న, ఎన్టిఆర్ జిల్లా కార్యదర్శి ఎన్. నాగేశ్వరరావు, డివైఎఫ్‌ఐ పట్టణ కార్యదర్శి జక్కులూరి రవి, యుటిఎఫ్ జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు, యుటిఎఫ్ నాయకులు పిఎస్ హరనాధరెడ్డి, కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చనుమోలు సైదులు,సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్, ఎస్ఎఫ్ఐ ఎన్టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ నందిగామ డివిజన్ కార్యదర్శి గోపి నాయిక్, సయ్యద్ ఖాసిం, లాల్ సలామ్, ప్రజాసంఘాల నాయకులు ఎం.శ్రీనివాసరావు, జర్నలిస్టుల సంక్షేమ యూనియన్ నాయకులు ఎ.వి.నారాయణ, పిఇటిలు గురునాధం, ఎసోబు, హుస్సేన్, శ్రీనివాసరావు,సూర్యం, ఎన్సిసి క్యాడెట్లు, ఎఎన్ఎం,అంబులెన్స్ సిబ్బంది క్రీడాకారులకు సేవలందించారు


విజేతలకు బహుమతులు పంపిణీ చేస్తున్న దశ్యం



రైల్వే లైన్ పనులు నిలుపుదల చేయాలని వినతి

ప్రజాశక్తి-మైలవరం : రైల్వే లైన్ సర్వే పనులను నిలుపుదల చేయాలని శుక్రవారం విజయవాడ వచ్చిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజనర్ ఎ.కె జైన్‌ను కలసి మైలవరానికి చెందిన రైతులు వినతిపత్రం అందజేశారు. విజయవాడ కేంద్రంగా వస్తు రవాణా నిమిత్తం జిల్లాలోని పలు గ్రామాల మీదుగా మధ్య ప్రదేశ్‌లోని ఇటాచ్ వరకూ కొత్త ప్రత్యేక వస్తు రవాణా కారిడార్ పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మైలవరం, జి.కొండూరు మండలాలకు చెందిన కొంతమంది రైతులు రెండు పంటలు పండే భూములు కోల్పోతున్నామని, పలుమార్లు అధికారులకు విన్నవించారు. ఈ నేపథ్యంలో విజయవాడ వచ్చిన ఎ.కె జైన్‌ను కలసి వినతి పత్రం అందజేసిన వారిలో రైతులు గోగులమూడి సాంబశివారెడ్డి, నాగులూరు ఆజాద్, జగన్నాధంబాబు, అలవాల రామకృష్ణారెడ్డి, కేసరి సుందర్ రెడ్డి, జోనబోయిన జమలయ్య, ఏరువ విశ్వనాధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నివారణకు చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - గంపలగూడెం : ప్రజా జీవనాన్ని అస్తవస్తం చేస్తున్న ప్లాస్టిక్ పై ప్రభుత్వ అధికారులు స్పందించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గంపలగూడెం మండల జన విజ్ఞాన వేదిక సభ్యులు, సామాజిక కార్యకర్త బంక జాన్ సుందరావు ఉత్తరం ద్వారా స్పందించారు. గత ఏడాది కాలంగా ప్లాస్టిక్ నివారణకై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ కింది స్థాయిలో ఎటువంటి ఆచరణ సాధ్యం కానీ పరిస్థితులు నెలకొన్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ వల్ల జరుగుతున్న నాశనాన్ని ఉత్తరం ద్వారా వివరిస్తూ సుందర్ రావు శుక్రవారం ఆవేదన చెందారు. ఇకనైనా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి చర్యలు చేపట్టాలని ఆ ఉత్తరంలో సుందర్ రావు ప్రభుత్వాన్ని కోరారు.

పెన్షన్ లబ్ధిదారులకు నోటీసులు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో 1000 చదరపు అడుగుల ఇంటి స్థలం ఉంటే పింఛన్లు రద్దుచేయాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు సుమారు 200 మంది పెన్షన్‌దారులకు నోటీసులు అధికారులు అందించారు. 1000 చదరపు అడుగుల ఇంటి స్థలం ఉంటే పింఛన్లు రద్దు చేసే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో పెన్షన్‌దారులకు ఇచ్చిన నోటీసుల్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని సిపియం కొండపల్లి పట్టణ కార్యదర్శి యం మహేష్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో పెన్షన్‌దారులకు 1000 చదరపు అడుగులు ఇంటిస్థలం ఉన్నట్లయితే రద్దు చేస్తామని పెన్షన్‌దారులకు వాలంటీర్ల ద్వారా నోటీసులు ఇవ్వటాన్ని సిపిఎం కొండపల్లి మున్సిపాలిటీ కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.

మంచినీటి పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-చందర్లపాడు : మండలంలోని విభరింత లపాడు గ్రామంలో రూ.8 లక్షల అంచనా విలువతో "జల జీవన మిషన్" ద్వారా ఇంటింటికి కుళాయి పథకంలో భాగంగా చేపట్టనున్న వాటర్ లైన్ ఏర్పాటు పనులకు శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శుక్రవారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి సురక్షితమైన మంచినీటిని అందించటమే జల్‌జీవన్ మిషన్ లక్ష్యమని, జలజీవన్ మిషన్ ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి కనెక్షన్లు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ, మండల పార్టీ కన్వీనర్ లు పాల్గొన్నారు.

ఎనిమిదో రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి-వీరులపాడు : మండలంలో వీరులపాడు గ్రామంలో మండల మార్పు గురించి ఎనిమిదో రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. గ్రామానికి చెందిన నాయకులు నిరాహార దీక్షలో కూర్చున్న వారికి నిరసన పూలమాలవేసి ప్రారంభించారు.ఈ దీక్షలో అన్నవరం గ్రామానికి చెందిన ఈదర నాగేశ్వరరావు, మల్లెల నరసింహారావు, తోటకూర చమలయ, బెజ్జ వెంకటేశ్వర్లు, కొండపాటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



మిర్చి నమూనాలను ఉన్నతాధికారులకు అందజేస్తాం

- సీనియర్ సైంటిస్ట్ వెంకటరమణ

ప్రజాశక్తి - గంపలగూడెం

సేకరించిన మిర్చి పంట నమూనాలను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు గుంటూరు లామ్ ఫార్మ్ సీనియర్ సైంటిస్ట్ సి వెంకటరమణ తెలిపారు. గంపలగూడెం మండలం పెనుగలను శివారు గ్రామమైన జింకల పాలెం లో ఈ సంవత్సరం సుమారు 60 ఎకరాల్లో 30 మంది కౌలు రైతులు మిర్చి పంట సాగు చేశారు. పంట ఎదుగు బదులు లేకుండా, కాపు లేకుండా కుషించి పోవడంతో రైతులు ఆందోళన చెందారు. ఈ పరిస్థితుల్లో విత్తనాలు సేకరించిన నందిగామ రైతు నేస్తం షాపులో కొనుగోలు చేయగా ఆ షాపు ఎదుట స్థానిక కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే. అనంతరం రైతులకు జరిగిన అన్యాయాన్ని జిల్లా స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేయగా, శుక్రవారం సదర అధికారి పంట పొలాలను పరిశీలించారు. సదరు నమూనాలను ఉన్నతాధికారులకు అందజేస్తామని వివరించారు. కార్యక్రమంలో జిల్లా కౌలు రైతులు సంఘం అధ్యక్షులు గువ్వల సీతారామిరెడ్డి, మండల రైతు సంఘం కార్యదర్శి మద్ది రెడ్డి వెంకట్ రెడ్డి, తిరువూరు ఉద్యానవన శాఖ అధికారి సహిన అహ్మద్, జిల్లా అధికారి టి బాలాజీ, గంపలగూడెం మండల వ్యవసాయ అధికారి సాయిశ్రీ పాల్గొన్నారు

డాక్టర్ వరుణ్ కార్డియాక్ సైన్సెస్‌లో అత్యంత అరుదైన గుండె శస్త్ర చికిత్స

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : నగరంలోని వరుణ్ కార్డియాక్ సైన్సెస్‌లో అత్యంత అరుదైన గుండె శస్త్ర చికిత్స కీ హోల్ పద్ధతిలో విజయవంతంగా నిర్వహించినట్లు ప్రముఖ కార్డియాల జిస్టు డాక్టర్ గుంటూరు వరుణ్ తెలిపారు. బెంజిసర్కిల్ వద్ద గల డాక్టర్ వరుణ్ కార్డియాక్ సైన్సెస్ నందు శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్మనరీ వాల్వ్ మార్పిడి శస్త్ర చికిత్సను కీ హోల్ పద్ధతిలో చేసినట్లు తెలిపారు. 18 సంవత్సరాల వయసు గల యువతి నడిస్తే ఆయాసం, ఆహారం తీసుకోలేని స్థితిలో తమ వద్దకు చికిత్స కోసం వచ్చినట్లు తెలిపారు. యువతికి మూడేళ్ల వయసులోనే గుండె దిగువ భాగంలో ఉండే రెండు గదుల మధ్య గోడకు రంధ్రం ఉందని, పుపున మహాధమని కవాటం మూసుకుపోయిందని గుర్తించినట్లు తెలిపారు. దీనికి ఆపరేషన్ చేయవలసని అవసరం ఉందని గుర్తించి సంప్రదాయ పద్ధతిలో కాంప్లెక్స్ ఇంట్రా కార్డియాక్ రిపేర్ ఆపరేషన్ చేసి, రంధ్రాన్ని మూసివేసి వాల్వ్ రిపేర్ చేసినట్లు తెలిపారు. చిన్నతనంలో రిపేర్ చేసిన పల్మనరీ వాల్వ్ వివిధ కారణాలతో తిరిగి పాడైందన్నారు. అక్కడ నుండి రక్తం లీకవుతుందని, అంటే గుండె నుండి చెడు రక్తాన్ని



ఊపిరితిత్తులకు చేరవేసి, వెనక్కి రాకుండా మూసుకు పోవాల్సిన కవాటం నుండి రక్తం వెనక్కు లీకవుతు ందన్నారు. దీనిని గమనించి వైద్య నివేదికనలు పరిశీలించి కీ హోల్ పద్ధతిలో సర్జరీ చేయవచ్చని అంచనాకు వచ్చినట్లు తెలిపారు. పాప తల్లిదండ్రులకు విషయాన్ని తెలియచేసి కీ హోల్ పద్ధతిలో ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఆపరేషన్ తరువాత కేవలం 24 గంటల్లోనే వెంటిలేటర్‌ను తొలగించి నడిపించినట్లు తెలిపారు. 36 గంటల్లో ఐసీయూ నుండి వార్డుకు, మార్చినట్లు తెలిపారు. 72 గంటలు గడచిన తరువాత డిశ్చార్జి చేసినట్లు తెలిపారు. ఇటువంటి ఆపరేషన్ దేశంలోనే రెండవసారి నిర్వహించినట్లు తెలిపారు. తొలి ఆపరేషన్ కూడా తమ ఆసుపత్రిలోనే నిర్వహించినట్లు తెలిపారు.

వైసిపి పాలనలో రాష్ట్రం దివాళా : టిడిపి



ప్రజాశక్తి-ఎ.కొండూరు : ఎ.కొండూరు మండలం మారేపల్లి గ్రామంలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం శుక్రవారం టిడిపి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. గ్రామంలో సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగన్ పాలనలో రాష్ట్రం దివాళా తీసిందన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, గడ్డి కృష్ణారెడ్డి, వనపర్ల డేవిడ్ రాజు, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీపీ వాసం మునియ్య, గ్రామ సర్పంచ్ నన్నపనేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** పట్టణంలోని డాంగే నగర్ నందు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకష్ణ, కౌన్సిలర్లు సామినేని మనోహర్, పేరం సైదేశ్వర రావు, మర్రి శ్రీనివాసరావు, గింజపల్లి రాము, షేక్ జానీ పాల్గొన్నారు.

పాఠశాలలో లైంగిక వేధింపులు

ప్రజాశక్తి-మైలవరం : విద్యాబుద్ధులు నేర్పాల్సిన గురువులే విద్యార్థినిలు పట్ల కీచకులుగా మారుతున్నారు. మహిళలు, స్త్రీల రక్షణ పట్ల ప్రభుత్వాలు అనేక చట్టాలు తీసుకు వచ్చినా కొంతమంది అవేమి మాకు పనిచేయవని, వారు వికృత చేష్టలు చేస్తూనే వున్నారు. తాజాగా విద్యార్థినులపై ఇద్దరు సీనియర్ ఉపాధ్యాయులు లైంగికంగా వేదించడంతో వారు భయాందోళనలకు గురైన సంఘటన ఎన్‌టిఆర్ జిల్లా జి.కొండూరు మండలంలో చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం జి.కొండూరులోని ఎస్ ఎస్ఆర్ జిల్లా పరిషత్ హైస్కూలులో ఇద్దరు సీనియర్ ఉపాధ్యాయులు గత కొంతకాలంగా చదువులో వెనుకబడిన విద్యార్థినులను టార్గెట్ చేస్తూ ఆ బాలికలను లైంగికంగా వేదిస్తున్నారు. దీంతో ఆ బాలికలు విషయాన్ని తల్లితండ్రులకు తెలియజేశారు. ఈ నెల 22వ తేదీన స్థానిక శాసనసభ్యులు జిల్లా పరిషత్ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థినులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నారని తెలుసుకున్న విద్యార్థినుల తల్లితండ్రులు ఫిర్యాదు చేసేందుకు వెళ్ళారు. అక్కడ అధికార పార్టీకి చెందిన కొందరు నేతలు వారికి సర్దిచెప్పి వెనక్కి పంపించారు, అధికార పార్టీకి చెందిన నేత రాజీచేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ఫిర్యాదు చేస్తే తమ పిల్లల భవిష్యత్తు ఏమవుతుందోనని తల్లితండ్రులు ఆందోళన చెందుతున్నట్లు సమాచారం. ఐతే ఈ ఇరువురు ఉపాధ్యాయులు గతంలో గంగినేని పాఠశాలలో పనిచేస్తున్న సమయంలో కూడా విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో తల్లితండ్రులు దేహశుద్ది చేశారు. రిటైర్‌మెంట్‌కు దగ్గరలో వున్న వీరు ఇరువురూ వారి చేష్టలను మానుకోకపోవడంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జి.కొండూరు ఎస్.ఐ ధర్మరాజు, యం.ఇ.ఒ నర్శింహారావులను విద్యార్థుల తల్లితండ్రులు ఫిర్యాదు చేశారా అని వివరణ అడుగగా యం.ఇ.ఒ ఫిర్యాదు రాలేదని తెలియజేశారు.ఎస్.ఐ ధర్మరాజు ఫిర్యాదు రాలేదని, విషయం తెలిసి విద్యార్థినుల తల్లితండ్రులతో మాట్లాడుతున్నట్లు తెలిపారు. పాఠశాల హెచ్ యం వై రాజశేఖర్‌ను వివరణ కోరగా గత రెండు రోజుల నుండి స్కూల్‌కి సెలవు పెట్టానని, శుక్రవారం ఉదయం ఒక విద్యార్థిని తల్లితండ్రులువచ్చి విషయాన్ని చెప్పారని, ఉపాధ్యాయులను మందలించినట్లు చెప్పారు. ఉన్నతాధికారులకు తెలియజేయగా లిఖితపూర్వకంగా ఫిర్యాదు ఇవ్వమన్నారని తెలిపారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా ప్రవర్తించిన కీచక ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పలుచోట్ల రైతు దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

రైతు దినోత్సవ వేడుకలు జిల్లావ్యాప్తంగా శుక్రవారం జరిగాయి. గుడివాడ : జనసేన పార్టీ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవ కార్యక్రమాన్ని రైతుల మధ్య నిర్వహించారు. శుక్రవారం స్థానిక బేతవోలు లోని రైతుల వద్దకు జనసేన నాయకులు వెళ్ళి రైతుల పడుతున్న కష్టలు తెలుసుకున్నారు. జనసేన నాయకులు సంద పవన్, పాలంకి సారధి మాట్లాడారు. నాయకులు షేక్. మీరాషరీఫ్,



అవనిగడ్డలో

మాచర్లరామకష్ణ, గంటాచైతన్య, షేక్ రబ్బాని, సనక నాని, కొట్టే శివ, అర్జా కష్ణ, వడ్డే గిరి, అయ్యప్ప, పాల్గొన్నారు. **చల్లపల్లి :** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ రైతు దినోత్సవం నిర్వహించారు. గాంధీ క్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొని రైతులకు జరుగుతున్న నష్టాలను వివరించారు. కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, బావిరెడ్డి వెంకటేశ్వరరావు, ఘంటసాల రాజమోహనరావు, మండలి ఉదయభాస్కర్, మండలి రామ్మోహనరావు, గుంటూరు వినయ్, యలవర్తి చిన్న, షేక్ బాబావాలి, మెగావత్ గోపి, కోనప రెడ్డి చంద్రశేఖర్, చెన్ను గాంధీ తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ :** భారత మాజీ ప్రధాన కీర్తిశేషులు' చౌదరి చరణ్ సింగ్ జయంతిని పురస్కరించుకొని భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు అవనిగడ్డ నియోజకవర్గంలోని ఆనకట్ట గ్రామంలో ఉద్యానవన రైతులు ఆధ్వర్యంలో నిర్వహించారు. పదిమంది రైతులను సన్మానించారు. జిల్లా ఉపాధ్యక్షులు మతి వెంకటేశ్వరరావు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, జిల్లా పార్టీ సమీక్ష కార్యదర్శి ఉస్మాన్ షరీఫ్, జిల్లా పార్టీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి బాసు నాంచారయ్య నాయుడు, సీనియర్ నాయకులు చెన్నగిరి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, కటికల వసంత్, ఐటి కోఆర్డినేటర్ నందగోపాల్, భదార్ల లోలాక్సనాయుడు తదితరులు పాల్గొన్నారు. **కోడూరు :** జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని కోడూరు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం వద్ద జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, జనసేన పార్టీ పీఏసీ సభ్యులు కొణిదల నాగబాబు సూచనల మేరకు జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా కోడూరు మండలంలోని పలు గ్రామాల్లో పంట దెబ్బతిన్న పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సాయంత్రం పార్టీ కార్యాలయం వద్ద 13 గ్రామ పంచాయతీలకు సంబంధించిన 13 మంది రైతులను పవన్ కళ్యాణ్ ముద్రతో ఉన్న మెమొంటో, శాలువాతో ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిట్టలంక గ్రామ సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు తోట సోమశేఖర రావు ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శిలు బాసు శివప్రసాద్, కోట ప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు కోట రాంబాబు, కార్యదర్శి బడే రాజశేఖర్, సంయుక్త కార్యదర్శి రేపల్లె మహేష్, మేడ పిచ్చయ్య, మాలే రాధాకష్ణ, ముత్తా కొండల్, బాదర్ల మల్లీ, చిట్టిప్రోలు సుబ్రహ్మణ్యేశ్వర రావు(మనీష్), కొప్పుల నరసింహం తో పాటు పెద్ద ఎత్తున పార్టీ నేతలు, రైతులు పాల్గొన్నారు. అవనిగడ్డ : చరణ్ సింగ్ జయంతిని పురస్కరించుకొని కిసాన్ దివాస్ కార్యక్రమాన్ని అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా సేంద్రియ పంటలు పండించే రైతు బండ్రెడ్డి బాలకష్ణ మాట్లాడారు. బాలకష్ణతో పాటు మోదుమూడి కి చెందిన సురేష్ కుమార్ నీ సత్కరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కెవి శాంత్ కుమారి ఐక్యూఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.బి సంధ్య శ్రీ సెంటర్ కోఆర్డినేటర్ రాజనాల అంకారావు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఏ వీర కుమారి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



కోడూరులలో

సంకల్పం, కృషితో విజయం తథ్యం :దీష్

ప్రజాశక్తి-గన్నవరం

సంకల్పం, కృషి ఉంటే సక్సెస్ మీ బానిస అవుతుందని ప్రముఖ సైకాలజిస్ట్ శ్రీపతి జగదీష్ అన్నారు. గన్నవరం మండలం కేసరపల్లి వికేఆర్ కళాశాలలో శుక్రవారం ఎపి డిపార్ట్మెంట్ ఆఫ్ యూత్ సర్వీసెస్ అసిస్టెంట్ మేనేజర్ నిమ్మగడ్డ నాగేశ్వరరావు



మాట్లాడుతున్న శ్రీపతి జగదీష్

ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం-కెరియర్ గైడెన్స్‌పై అవగాహనా తరగతులు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. జగదీష్ మాట్లాడుతూ చదువు విజ్ఞానాన్ని పెంచుతుందన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే ఎవరైనా తమకు ఇష్టమైన రంగంలో పరిజ్ఞానం పెంచుకోవడంతో పాటు దానిపై పట్టు సాధించాలన్నారు. చాలామందికి జీవితమంటే తినటం, జల్సాగా తిరగటం అనుకుంటారని దానివల్ల భవిష్యత్తులో అన్ని కష్టాలే ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. సైకాలజిస్ట్ అంబారపు విజయరత్నం మాట్లాడుతూ విద్యార్థులు మనసు పెడితే ఖచ్చితంగా ఏదో ఒక రోజు లక్ష్యాన్ని చేరుకుంటారన్నారు. చేతల్లో లేకుండా ఎన్ని చెప్పినా ప్రయోజనం ఉండబోదన్నారు. మనిషికి మరణించేంత వరకూ కూడా ఏదో ఒక సమస్య ఉంటుందన్నారు. వాటిని అధిగమించడమే జీవిత సారాంశమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు ఈ కళాశాలలో చదువుకొని ఐఏఎస్‌లు,ఐపీఎస్‌లు అయిన వారి జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నవీన్, ఉషశ్రీ పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో స్మార్ట్ లివింగ్ పోగ్రాం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

స్థానిక భాస్కరపురంలోని శుక్రవారం శ్రీచైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. దీనిలో భాగంగా ట్రాఫిక్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. బందరు ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్, వడ్డీకాసులు సత్యనారాయణ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు, పాటించవలసిన జాగ్రత్తలను తెలియ చేశారు. చరవాణిలో మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం వలన ఎటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయో వివరించారు. వడ్డీకాసులు మాట్లాడుతూ ద్విచక్రవాహనాలపై ప్రయాణించేతప్పుడు తప్పని సరిగా శిరస్త్రాణాన్ని ధరించాలని, ట్రాఫిక్ గుర్తులను పరిశీలిస్తూ, నిబంధలను పాటిస్తూ ప్రయాణిస్తే ప్రమాదాల బారిన పడరని సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రజలలో ట్రాఫిక్ పై అవగాహన కొరకు నగరంలో ర్యాలీని నిర్వహించారు. ప్రిన్సిపల్ ఆర్ వి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, ఆర్ఐ రాజేష్, జోనల్ కో ఆర్డినేటర్ ఎమ్ ఆశోక్ కుమార్ పాల్గొన్నారు.

టిడిపి నిరసన

గుడివాడ : మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో శుక్రవారం స్థానిక 22వ వార్డులోని కార్మికనగర్‌లో ఇదేం ఖర్మ మన రాష్ట్రనికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ నేడు రాష్ట్ర పరిస్థితి చూస్తుంటే ఎంతో దారుణంగా ఉందన్నారు. మన రాష్ట్రంపై కేంద్రం ప్రభుత్వం అప్పుల కోసం ఎగబడుతున్నట్లు ప్రకటించడం జరిగిందన్నారు. ఇలాంటి ప్రకటనలపై మాజీ మంత్రి కొడాలి నానే మాట్లాడితే బాగుంటుందన్నారు. నేటికి కూడ ప్రభుత్వం ఉద్యోగస్తులకు జీతాల రాక అనే ఇబ్బందులు పడుతునరన్నారు. వైకాపా నాయకులు మాట్లాడుతున్నట్లు రాష్ట్రం అభివృద్ధిలో కాదు అప్పులో ముందుగా ఉందని విమర్శించారు.

ధాన్యం కొనుగోళ్లలో ఫిర్యాదులు రాకుండా చూడాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో ధాన్యం కొనుగోలులో రైతుల సమస్యలపై దృష్టి సారించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు జరగాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలులో సమస్యలపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో శుక్రవారం కలెక్టర్ బంగ్లాలో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నందున, ఆర్బీకేలు, మిల్లులు తనిఖీలు ఎక్కువగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో గుర్తించిన లోపాలు ఎప్పటికప్పుడు సరిచేసుకుంటూ రైతుల నుండి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ఆర్బీకేలో విశ్లేషించిన తేమ శాతం ఫైనల్ అని, రైతులు మిల్లుల వద్దకు వెళ్లాల్సిన అవసరం. లేదన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నిబంధనలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఎస్ఒ పార్వతి, డిఎం సివిల్ సప్లయ్స్ డాక్టర్ ఏ.శ్రీధర్, జిల్లా రవాణాధికారి పి.సీతాపతిరావు, డిసిఒ పి.వి. ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

'పంచాయతీల్లో సుపరిపాలన అవసరం'

ప్రజాశకి-ఉంగుటూరు

పంచాయితీల్లో సుపరిపరిపాలన అవసరమని ఎంపీడీవో శేషగిరిరావు అన్నారు. శుక్రవారం ఉంగుటూరు మండల పరిషత్ కార్యాలయంలోఈనెల 25వ తేదిన సుపరిపాలన దినోత్సవం సందర్భంగా గ్రామాలలో మంచి పరిపాలనపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మంచి పరిపాలనే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయశాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అభినందనీయం : డాక్టర్ సోదేశ్‌బాబు

గుడివాడ : బండి గోవర్ధనరావు తన తండ్రి బండి కృష్ణమూర్తి జ్ఞాపకార్థం 250 మంది విద్యార్థులకు ఎస్-ఎస్‌సి స్టడీ మెటీరియల్ అందిచండం అభినందనీయమని డాక్టర్ సోదేశ్‌బాబు అన్నారు. శుక్రవారం స్థానిక ఎజికె ఉన్నత పాఠశాలలో జైభీమ్ జిల్లా ఎస్సీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ బాలబాలికలకు ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను మాజీ హెచ్‌ఎం టి.కోటేశ్వరరావు, కోడూరి కృష్ణారావులతో కలిసి ప్రభుత్వాసుపత్రి అసిస్టెంట్ సివిల్ సర్జన్ తలారి సోదేశ్‌బాబు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండి గోవర్ధనరావును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సింగవరపు నాగమల్లికార్జునరావు, దారం ఉంపేంద్ర, కొత్తూరి విజయ్, వంగా ఆనంద్, గూడపాటి శ్రీకాంత్, పి.వెంకటేశ్వరరావు, సిహెచ్ జోషి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మెటీరియల్ పంపిణీచేస్తున్న సోదేశ్‌బాబు

పట్టుదలతో ఏదైనా సాధించొచ్చు : బొండాడ

ప్రజాశక్తి-అవనిగడ్డ

ప్రతి విద్యార్థి జీవితంలో లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదల కషితో చదివితే ఏదైనా సాధించవచ్చునని ప్రముఖ పారిశ్రామికవేత్త బొండాడ రాఘవేంద్రరావు సూచించారు. శు



మాట్లాడుతున్న బొండాడ రాఘవేంద్రరావు

క్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వ్యాపార అభివద్ధి ఆర్థిక అంశాల ప్రభావంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అర్థశాస్త్రం ఐక్యుబేషన్ సెంటర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాఘవేంద్రరావు మాట్లాడారు. కషి, పట్టుదలతో పాటు ప్రణాళిక బద్ధంగా పనిచేస్తే ఏ రంగంలోనైనా రాణించొచ్చునన్నారు. పారిశ్రామికవేత్తలుగా ఎదిగిన వారంతా ఎంతో కష్టపడి ఆ స్థాయికి వెళ్లిన వారే అన్నారు ఏ రంగంలో ఆసక్తి ఉంటే ఆ రంగాన్ని ఎంచుకొని ముందుకెళ్లాలని రాఘవేంద్రరావు చెప్పారు.

వైఎస్సార్ బీమా సాయం అందజేత

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు గ్రామ పంచాయితీ పరిధిలోని 9 వ వార్డులో గురువారం దామెర్ల వెంకటేశ్వరావు మతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం వైఎస్సార్ భీమా రూ.10వేలు తక్షణ సహాయంగా 8 వ వార్డ్ మెంబర్ వెన్నా ప్రసాద్ చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎం.పి.టి.సి తిమ్మన నాంచారయ్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు అశోక్ ఎంపిక

ప్రజాశక్తి-వన్‌టౌన్: వచ్చే నెలలో ఢిల్లీలో జరిగే అండర్-19 స్కూల్ గేమ్స్ జాతీయ చెస్ పోటీలకు ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్‌కి చెందిన సరగడ అశోక్‌కుమార్ ఎంపికయ్యాడు. ఈ నెల 21, 22 తేదీల్లో అత్తిలిలో జరిగిన అంతర జిల్లాల స్కూల్ గేమ్స్ పోటీల్లో అశోక్ ద్వితీయస్థానం సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల కార్యదర్శి కె.ఎల్.వి మోహనరావు, ప్రధానో పాధ్యాయులు కె.శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.వి.ఎస్.ప్రసాద్, ఎస్.లక్ష్మి, స్కూల్ గేమ్స్ కార్యదర్శి వేమూరి రవికాంత అభినందించారు.



క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్

మొగల్రాజపురంలోని వీరమాచినేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ పాఠశాలలో సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెజి, ప్రాథమిక విద్యార్థులు పాల్గొని యేసుక్రీస్తు జన్మదిన వృత్తాంతాన్ని తెలిపే చక్కని నత్య నాటకాన్ని ప్రదర్శించారు. క్రీస్తు గేయాలను, జింగల్ బెల్ గీతాన్ని ఆలపించి నత్యాలు చేసి ఎంతగానో అలరించారు. విద్యార్థులు క్రిస్మస్ తాత, జోసెఫ్, మేరీ గొర్రెల కాపరులు, దైవ దూతలు, జ్ఞానులు, వేషధారణలో ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాఠశాల విద్యార్థులందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సంచాలకులు మేడ సీతారామయ్య, ఉపసంచాలకులు, ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ జయలక్ష్మి పాల్గొన్నారు.



'మహిళలకు రిజర్వేషన్ అమలు చేయాలి'

ప్రజాశక్తి-భవానీపురం: మహిళలకు రాజకీయ రంగంలో 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని గాంధీయవాది గాంధీ నాగరాజన్ అన్నారు. ఊర్మిళానగర్‌లోని గాంధీ ట్రస్టులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజకీయ రంగంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్, రాష్ట్రానికి ప్రత్యేక హోదా అమలు చేయాలని డిసెంబర్ 17న దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టినట్లు తెలిపారు. దీక్షకు మహిళల నుండి పెద్ద ఎత్తున స్పందన వచ్చిందన్నారు. 25 మంది ఎంపిలకు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. దేశంలోని ప్రతి రాష్ట్రంలో 21 రోజులు రిలే నిరాహార దీక్షలు చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో భారతి తదితరులు పాల్గొన్నారు.



ప్రజాసంఘాల ఆధ్వర్యంలో క్రిస్మస్ ఆటల పోటీలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న నటరాజు, సుధాకర్

ప్రజాశక్తి-విజయవాడ: సిఐటియు, కెవిపిఎస్, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో 31వ డివిజన్ అంబేద్కర్ కాలనీలో క్రిస్మస్ ఆటలు పోటీలు, విజేతలకు బహుమతుల ప్రదానం శుక్రవారం నిర్వహించారు. లెమన్‌స్పూన్, మ్యూజికల్ చైర్స్ తదితర ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎంవి సుధాకర్ మాట్లాడుతూ సాంప్రదాయకమైన ఆటలను ప్రోత్సహించాల్సిన ప్రభుత్వాలు ఆ దిశగా పని చేయడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జి నటరాజు, సిఐటియు నాయకులు వై.సుబ్బారావు, ఎం.బాబురావు, ఐద్వా నాయకులు ఎస్‌కె షకీలా, ఎస్‌కె ఆశ, డివైఎఫ్ఐ సెంట్రల్ సిటీ అధ్యక్షులు శివ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల బకాయిలు చెల్లించకపోతే ఉద్యమం ఉధృతం

ప్రజాశక్తి-విజయవాడ: ఆర్టీసి ఉద్యోగుల బకాయిలను తక్షణమే చెల్లించాలని, ఆర్టీసి కొత్త బస్సులను కొనుగోలు చేయాలని కోరుతూ విజయవాడ ఆర్టీసి హెడ్డాఫీసు వద్ద ఎపి పిటిడి (ఆర్‌టిసి) స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం జరిగింది. ఆర్టీసిలో హైయర్ బస్సులను నియంత్రించాలని, ఆర్టీసి ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లంచాలని, ఆర్టీసిని బలోపేతం చేయాలని నిరసనకారులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్‌కె జిలానీ బాషా మాట్లాడుతూ ఆర్టీసి ఉద్యోగుల బకాయిలను తక్షణమే చెల్లించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పెండింగ్‌లో పెట్టిన ఓటి బకాయిలను రోజు వారీ బస్ క్యాష్ నుంచి చెల్లించాలని కోరారు. ఆర్టీసికి కొత్త బస్సులను కొనుగోలు చేసి, దశలవారీగా అద్దె బస్సుల స్థానంలో ఆర్టీసి బస్సులను వేయాలని కోరరు. విద్యుత్ బస్సులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ నేరుగా ఆర్టీసికే ఇవ్వాలని అన్నారు. ఆర్టీసిలోని అద్దె బస్సు/ ఔట్‌సోర్సింగ్/ కాలాన్ డ్రైవర్ల విధానానికి స్వస్తి పలకాలని, రెగ్యులర్ పద్దతిలో నియామకాలు చేపట్టాలని కోరారు. అంతేగాక ప్రస్తుతం ఉన్న కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. మహిళా ఉద్యోగుల, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. 12వ పిఆర్‌సి కమిషన్‌ను నియమించి బోనస్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రీజనల్ జాయింట్ సెక్రటరీ ఎడి రావు, ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు సిహెచ్ పరమేశ్వరరావు, నాయకులు బిడిఆర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్లు తొలగింపు నోటీసులను ఉపసంహరించుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-వన్‌టౌన్: రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు పెద్ద పేట వేస్తున్నామని, పేదలందరికీ పెన్షన్లు ఇస్తున్నామని పెద్ద ఎత్తున ప్రచార ఆర్భాటం చేస్తూ నూతన సంవత్సరంలో పాత పెన్షన్లకు కోతలు కోస్తూ నోటీసులు జారీ చేయడాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఎం ఫ్లోర్ లీడర్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. 300 విద్యుత్ యూనిట్లు వాడకం, వెయ్యి గజాల ఇంటి స్థలం పైన ఉందని, ఒక రేషన్ కార్డులో ఇద్దరు పెన్షన్ పొందుతున్నారని, ఐటీ రిటర్న్ కడుతున్నారని ఇలా అనేక వంకలు చూపించి పేద, మధ్య తరగతి, వద్ధులు, వితంతువులు, వికలాంగుల పెన్షన్లు తొలగింపు కోసం నోటీసుల జారీని వెంటనే నిలుపుదల చేయాలని, పెన్షన్ల రద్దు ఆపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. విజయవాడ నగరంలో ఆరు వేల మంది పెన్షన్లు రద్దు చేసేందుకు నోటీసులు జారీ చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని, ఈ విషయంలో నగర మేయర్, ఎమ్మెల్యే వెంటనే స్పందించి పెన్షన్ల కోతల కోసే నోటీసులను నిలుపుదల చేయించాలని బోయి సత్యబాబు విజ్ఞప్తి చేశారు.

IN THE COURT OF FIRST ADDL.JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
O.S.1351/2019

Between
State Bank of India, rep by Chief Manager, RACPC-II, Vijayawada ...Plaintiff
AND
Billa Suresh Kumar son of Koteswararao, D.No.23-16-33, Ramalayam Street, Satyanarayanapuram, Vijayawada-11 ...Defendant

Defendant take suit summons in the above suit filed against you by the bank for realization of the suit amount of Rs.2,41,181/- under the loan account no.33905744187 and the said suit stands posted to 06-01-2023 for your appearance. Appear before the Hon'ble Court on that day at 10-30 A.M., personally or through an advocate. Else next step follows.

//By Order//
T.V.N.VASUDEVA RAO,
Advocate for Palintiff.

BEFORE THE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT VIJAYAWADA
I.A.No 98/2017 in C.C.No.54/2017

Between
Vasadi Sudhakar ...Petitioner/Complainant
And
M/S A.Z.Properties And Others ...Respondents/Opposite Parties
Proposed Respondents/Opposite Parties:
6.Medapati Surya Prakasa Reddy, S/o Chanti Reddy
7.Kanagala RamBabu, S/oNarasimha Rao
8.Dwarampudi Venkata Reddy, S/o Vereddi
9.Medapati Siva Balakrishna Reddy, S/o Chanti Reddy
All R/o D.No.7-285A, Banginapalli Thota, Nuzividu, Krishna District.

పై నెంబరు కంప్లైంటు నందు కంప్లైనెంటు, ఆపోజిట్ పార్టీలపై పై కంప్లైంటు దాఖలు చేసి తదుపరి మిమ్ములను కూడా ప్రోపోజ్డ్ ఆపోజిట్ పార్టీలుగా చేర్చమని కోరుతూ I.A.No 98/2017 దాఖలు చేసియున్నందున సదరు ఐ.ఏ నోటీసు నిమిత్తం పై కోర్టు వారు ది.30-12-2022వ తేదీకి వాయిదా వేసినారు. కావున ది.30-12-2022 వ తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం గం.10-30ని.లకు స్వయముగా గానీ, అడ్వకేటు ద్వారా గానీ హాజరై తమకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించెదరని యిందుమూలముగా తెలియచేయడమైనది.

(BY ORDER OF COURT)
VENKAT S.P.M
Advocate for Petitioner/Complaianant,
Mobile No.9346185636
Vijayawada.

మొదటిపేజీ తరువాయి

తెలుగు వైభవం

ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకట రమణ పాల్గొని ప్రసంగించారు. కీలకోపన్యాసం పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ గరికపాటి నరసింహారావు ఇచ్చారు. ఈ సందర్భంగా గరికపాటి నరసింహారావు ప్రసంగం ఆద్యంతం ఉల్లాస భరితంగా చక్కటి హాస్య పద్యాలతో సాగింది. సాయంత్రం జరిగిన సాహితీ బాంధవులకు పురస్కార ప్రధానోత్సవం జరిగింది. ఈకార్యక్రమంలో బెంగుళూరుకు చెందిన పువ్వాడ శివరామ విట్టల్, పువ్వాడ వేణుగోపాల్, తెనాలికి చెందిన కొత్త సుబ్రహ్మణ్యంలకు పురస్కారాలను అందచేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా చిత్తూరుకు చెందిన కె.నేక్షిత భరత నాట్యప్రదర్శన సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. నందమూరి తారక రామారావు వేదికపై పత్రికా ప్రతినిధుల సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో కవి సంధ్య పత్రిక సంపాదకులు శిఖామణి అధ్యక్షత వహించారు. సీనియర్ జర్నలిస్టులు నిమ్మరాజు చలపతిరావు, రెంటాల జయదేవ్, రమ్యభారతి సంపాదకులు చలపాక ప్రకాష్, సీనియర్ జర్నలిస్టులు యడవల్లి శ్రీనివాసరావు, దుర్గరాజు స్వాతి, ఎం.ఎస్. ప్రసాద్ తదితరులు తెలుగుభాషా వికాసానికి ఏ విధంగా కృషి చేయాలో వివరించారు.

దస్తావేజులు పోయినవి

ఎన్టీఆర్ జిల్లా, ఏ.కొండూరు మండలం, రేపూడి గ్రామానికి చెందిన గండ్ర రామచంద్రారెడ్డి వ్యవసాయ భూముల వివరాలు గల దస్తావేజులు పోయినవి. సదర్ దస్తావేజులలో గంపలగూడెం మండలం మేడూరు రెవెన్యూ పరిధిలో వ్యవసాయ భూముల వివరాలు కలవు. డాక్యుమెంట్ నెంబర్ 1625/2008లో ఆర్ఎస్ నంబర్ 289/1లో 1.86 యకరాలు, డాక్యుమెంట్ నెంబర్ 276/1సి లో 1.94 ఏకరాలు, డాక్యుమెంట్ నెంబర్ 276/3సిలో 1.13 యకారాలు, డాక్యుమెంట్ నెంబర్ 289 /1లో 65 సెంట్లు భూముల వివరాలు ఉన్నవి. 10-11-2022 న డాక్యుమెంట్లు రేపూడి నుండి కంభంపాడు ఫోటోస్టార్ట్ తీయించేందుకై బైక్ పై వెళుతుండగా ఎక్కడో పోయినవి. ఎవరికైనా దొరికిన ఎడల 89 78 74 50 52 నంబరుకు తెలియజేయగలరు.

ఇట్లు,
గండ్ర రామచంద్రారెడ్డి,
రేపూడి గ్రామం.

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
సక్సెషన్ ఓ.పి.291/2022

అన్నవరపు సురేష్ ...పిటీషనర్
ఎదిరి
1.మాడుపల్లి రత్నచాముండేశ్వరి భర్త.గోపాలకృష్ణయ్య, డోర్ నెం.41-3-2, జిఎఫ్.2, బసవరామయ్య స్ట్రీట్, కృష్ణలంక, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా.
2.చలువాది సీతాదేవి భర్త.మురళీకృష్ణ, డోర్ నెం.30-16-13, వీరమాచనేని రంగనాథ్ స్ట్రీట్, సీతారామపురం, బకింగ్‌హమ్ పేట, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా. ...రెస్పాండెంట్లు

పై నెంబరులోని పిటీషనర్ అయిన అన్నవరపు సురేష్ ను లేటు అన్నవరపు నాగమణిక్యరావు మరియు అన్నవరపు సరోజిని గార్లు దత్త పుత్రునిగా స్వీకరించినారు. సదరు దత్త స్వీకార పత్రము తెనాలి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో డాక్యుమెంట్ నెం.148/1991, ది.20-10-1991న రిజిష్టర్ కాబడినది. దరిమిలా పిటీషనర్ దత్త తల్లిదండ్రులకు 400 షేర్లు అపోలో హాస్పటల్స్ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్ వుండి వున్నది. సదరు షేరుల గురించి అపోలో హాస్పటల్ వారితో సంప్రదింపులు జరుపుచుండగా చివరకు ది.18-01-2018న సక్సెషన్ సిర్టిఫికెట్ కంప్లైంట్ కోర్టు ద్వారా తీసుకుని దాఖలు చేస్తే షేర్లు లెక్కలు తీసి యిస్తామని తెలిపియున్నంతలో పై కోర్టులో సక్సెషన్ సర్టిఫికెట్ కొరకు పిటీషన్ దాఖలు చేయగా శ్రీయుత కోర్టు వారు పేపరులో ప్రచురించమని ఉత్తర్వులు చేసినారు. కనుక ఈ పిటీషనర్ అయిన అన్నవరపు సురేష్ గారి సక్సెషన్ సర్టిఫికెట్ యిచ్చుటకు ఎవరికైనా ఆక్షేపణలున్న యెడల ది.25-01-2023వ తేదీ ఉదయం 10-30 గంటలకు పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

వాయిదా:25-01-2023

గడ్డిపాటి రాంబాబు,
నాగళ్ల హరీష్,
పిటీషనర్ తరుపు అడ్వకేట్స్,
తెనాలి, సెల్ నెం 9490224350.

IN THE COURT OF THE VIIth ADDITIONAL DISTRICT JUDGE AT VIJAYAWADA
M.V.O.P.No 449/2021

Between:
SK.Khadhar and others ...Petitioner
and
1)S.Sadik Babu
2)SK.Masthan Vali
3)Bajaj allianz General Insurance Company Ltd. ....Respondents
To
ప్రతివాది నెంబర్ 2: Sk.Masthan Vali, S/o Phakeer Saheb, aged about 75 years, Resident of Door No.2-82, Gosala, Vanukuru, Krishna, Andhra Pradesh-521151, Owner of the Motor Cycle Bearing No.AP39F9278

పై నెంబరు దావా ప్రొసీడింగ్స్‌లో 2 వ ప్రతివాదికి పంపిన నోటీసులు అందకపోవడం వలన పైన తెలిపిన కోర్టు నందు 19-01-2023 వ తేదీన ఉదయం గం.10-00ని॥లకు ప్రత్యమ్నంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు కావలెను. అట్లు కానిచో సదరు దావా ప్రొసీడింగ్స్ మీ పరోక్షమందు తీర్మానించగలని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేదీ:19-1-2023

యస్.నారాయణరావు,
వాది తరపున అడ్వకేటు,
విజయవాడ,
సెల్ నెం.7032390383.

IN THE COURT OF THE ADDL SENIOR CIVIL JUDGE AT: MACHILIPATNAM,
E.A.No.49/2022 in E.P.No.33/2019
in
O.S.No 93/2017

Between:-
Garikipati Subrahmanyam ...Petitioner/DHR
V/S
Jonnalagadda Krishna Murthy(died) & others ...Respondents/JDR's
5th Respondent/ 5th JDR:
Veerla Revathi, W/o.Kiran Kumar, R/o. D.No.1-22, Peruru, Mudinepalli Mandal

పై నెంబరు E.A.49/2022 నందు కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం 5 వ రెస్పాండెంట్/5 వ JDRకు Notice నిమిత్తం ది.05-01-2023 వ తేదీకి వాయిదా అయి వున్నది. కావున సదరు వాయిదా రోజున పై కోర్టు వారి యెదుట ఉదయం గం.10-30 ని॥లకు స్వయంగా గానీ లేదా న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెల్పుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడును అని తెలియజేయడమైనది.

Date of Hearing :05-01-2023
మచిలీపట్నం,
ది.21-12-2022

ఇట్లు
Suresh Babu Perni
Advocate
Machilipatnam
Cell No.9346422969.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT GUDIVADA
O.S.No.289/2016

Between:
Nidumolu Lakshmi Sakunthala ...Plaintiff
AND
Mannem Padma(died) and Five others ...Defendants
పై నెంబరు దావాలో Defendant No.6 అనగా
D6: Mannem Kumari, D/o Mannem Eswara Rao, Hindu, Aged about 35 years, R/o Kowthavaram Village, Gudlavalleru Mandal, Krishna District.

వారికి శ్రీ కోర్టు వారి ద్వారా పంపిన Summons Serve కానందున, సదరు Summons ను Substitute Service ద్వారా అమలు చేయుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పై నెంబరు దావాలోని ది.29-12-2022 తేదీన ఉదయం 10-30 గంటలకు పై కోర్టు వారి ఎదుట ప్రత్యక్షంగా గాని, లేక లాయరు గారి ద్వారా గానీ హజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున పై నెంబరు దావాను తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:29-12-2022

ఇట్లు
శ్రీ జి.ఎల్.ఎన్.వి.అప్పాజి,B.com.,B.L
వాది తరపు న్యాయవాది,
గుడివాడ.

పెనమలూరులో నేడు చేయూత

ప్రజాశక్తి - పెనమలూరు,

తెలుగ అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా తానా ఆధ్వర్యంలో నేడు పెనమలూరు హైస్కూల్‌లో చేయూత కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అసోసియేషన్ మీడియా కో ఆర్డినేటర్ మలినేని ఠాగూర్ ఒక ప్రకటనలో తెలిపారు. చైతన్య స్రవంతి పేరిట చేయూత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా పెనమలూరు హైస్కూల్‌లో చదువుతున్న 50 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేస్తున్నట్లు తెలిపారు. రైతులకు పవర్ స్ప్రేయర్ సేఫ్టీ కిట్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. వీటితోపాటు తానా ఫౌండేషన్ ట్రస్టీ విద్య గారపాటి సమన్వయంతో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్, చెవి వినికిడి సమస్యలపై క్యాంపును నిర్వహించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 5 సంవత్సరాలలోపు పిల్లలకు వినికిడి సమస్యలు ఉంటే ఉచితంగా ఆపరేషన్ చేయించనున్నట్లు మలినేని ఠాగూర్ తెలిపారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - పెనమలూరు

క్రిస్మస్ సందర్భంగా శుక్రవారం కంకిపాడు



మండలంలోని ఉప్పులూరులో సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాంజేంద్ర ప్రసాద్, గొట్టిపాటి రామకృష్ణ, దేవినేని గౌతమ్‌లు పాల్గొని కేకును కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీసు కీర్తనలు ఆలపించి, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమాలలో రావి సురేష్, పడవల మధుసూదనరావు, సూదిమల్ల రవీంద్ర, అన్నే మురళి, ఎం. ప్రభాకర, లాం ఎలీషా తదితరులు పాల్గొన్నారు..

ఉపాధి కూలీలకు సరైన వేతనాలు

ప్రజాశక్తి-గన్నవరం

ఉంగుటూరు మండలంలోని వెన్నూతల గ్రామంలో శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.ఎస్.వి



కూలీలతో మాట్లాడుతున్న ఎంపిడిఒ శేషగిరిరావు

శేషగిరిరావు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు పరిశీలించారు. మొక్కలు నాటడం, సంరక్షణ పనులను పరిశీలించారు. ఫీల్డ్ అసిస్టెంట్లతో మాట్లాడి పనిలో క్వాలిటీ ఉండాలన్నారు. దినసరి వేతనం రోజుకు రూ.257 వచ్చే విధంగా పని చేయాలని కోరారు. గ్రామంలో మొక్కలు పెంపకం ఆవశ్యకత గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సత్యసాయి బాబు, ఉపాధి హామీ సిబ్బంది హాజరైనారు.

పీవీ నరసింహారావుకు ఘననివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ

భారత మాజీ ప్రధాని కీర్తిశేషులు పీవీ నరసింహారావు వర్ధంతిని అవనిగడ్డ గాంధీ చేతనలో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, మండలి ఉదయ భాస్కర్, ఘంటసాల రాజమోహనరావు, బావిరెడ్డి వెంకటేశ్వరరావు, మండలి రామ్మోహనరావు, కోనపరెడ్డి చంద్రశేఖర్, గుంటూరు వినయ్, యలవర్తి చిన్న, షేక్ బాబావాలి చెన్ను గాంధీ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ

ఆరోగ్యం పట్ల జర్నలిస్టులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రముఖ పారిశ్రామికవేత్త బొండాడ రాఘవేంద్రరావు సూచించారు. అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో 246 మంది జర్నలిస్ట్ కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించారు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇండియన్ రెడ్ క్రాస్ కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో బొండాడ గ్రూప్ ఆఫ్ సి అండ్ ఎండి బొండాడ రాఘవేంద్రరావు ఆర్థిక సహాయంతో వైద్య శిబిరం నిర్వహించారు. తాడేపల్లి మణిపాల్ హాస్పిటల్ అడ్రస్ డెంటల్ వాహనం ద్వారా వైద్య సేవలు అందించారు. కొండాడ ప్రారంభించి మాట్లాడుతూ జర్నలిజం అంటే సమాజంలో ఎంతో గౌరవప్రదమైనదని కానీ వారి జీవితాలు మాత్రం దుర్భరంగా ఉన్నాయన్నారు. జర్నలిస్టు పాంచజన్య విధి నిర్వహణలో ఉండగా గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరమన్నారు. ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఎవరన్నా ముందుకు వచ్చి ఏదైనా సహాయ కార్యక్రమం చేపడితే తన వంతు సహాయం అందిస్తామని చెప్పారు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని సహాయం అందించాలని సూచించారు. రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ బాలాజీ మాట్లాడుతూ రక్తం కొరత ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని కోరారు. కోవిడ్ సమయంలో బండాడ రాఘవేంద్రరావు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా రాఘవేంద్రరావుని దివిసీమ జర్నలిస్ట్‌లు మెమెంటో అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి మహబూబ్ బాషా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ కోఆర్డినేటర్ బిబిఎస్ కుమార్, రెడ్ క్రాస్ జిల్లా మేనేజర్ రెడ్ బి.శంకర ఆనంద్, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఉమారాణి, అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ నాగలక్ష్మి, డాక్టర్



బొండాడ రాఘవేంద్రరావును సత్కరిస్తున్న జర్నలిస్టులు

బి.వీరేంద్రనాథ్, డాక్టర్ టి.హనుమంతయ్య, డాక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు, డాక్టర్ రామిశెట్టి శంకర ఆనంద్, డాక్టర్ పి.నాగజ్యోతి, అవనిగడ్డ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వంగర శేషగిరిరావు, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎ.వీరకుమారి, దివి జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పుట్టి శ్రీనివాసరావు, నడకుదుటి లీలాబ్రహ్మేంద్ర, కోశాధికారి టీవీ సాంబశివరావు, అవనిగడ్డ, నాగాయలంక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అప్పికట్ల శ్రీనివాసరావు, లేపాక నాగేశ్వరరావు, ఆర్.సుబ్రహ్మణ్యం, జి.సుధీర్ బాబు, కె.యు.గాగారిన్, అలపర్తి గోపాలకృష్ణ, దివి సారంగపాణి అయ్యంగార్, అడపా సాయిబాబు, పెరవలి రవి శేఖ బాసు, లంక బాబు, కోట సుబ్బారావు, ఉప్పాల సుబ్బారావు, యర్రంశెట్టి సుబ్బారావు, జిలాని, జయరామ్, మునీశ్వరావు, ఆరు మండలాలకు చెందిన జర్నలిస్టులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్ జయప్రద మృతి

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ రెండోవార్డులోని ఏడోసెంటర్లో అంగన్వాడీ వర్కర్‌గా పనిచేస్తున్న దిడ్ల జయప్రద (58) గురువారం రాత్రి గుండెపోటుతో మృతిచెందారు. ఆమెకు కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. మృతిచెందిన విషయం తెలియగానే ప్రాజెక్టు పరిధిలోని నాగాయలంక, అవనిగడ్డ, కోడూరు మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు సీతాలంకలోని జయప్రద స్వగృహానికి వచ్చి ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు



శీలం నారాయణరావు, ఎండి కరీముల్లా, అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నిర్మల జ్యోతి, రమా దేవి, ప్రాజెక్ట్ నాయకులు అన్నపరెడ్డి నాగమణి, నిర్మల, కృష్ణవేణి, కాశీ హంస, టీచర్లు ఆయాలు భౌతికాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. విధి నిర్వహణలో ఉండి మరణించిన అంగన్వాడీ వర్కర్స్‌కు ప్రభుత్వం సహాయం అందించాలనీ, ఆమె కుటుంబాన్ని ఆదుకోవాలని అంగన్వాడీ, సిఐటియు నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు.

బాధితుల్ని వెంటనే విడుదల చేయాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

బీమాకొరెగావ్ బాధితుల్ని వెంటనే విడుదల చేయాలని కోరుతూ కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేత్కర్ విగ్రహం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. బీమా కొరెగావ్ కేసులో ఎన్ఐఎ సాక్ష్యాలు అమెరికా లేబొరేటరీలో చొప్పించినవని తేలిన నేపథ్యంలో వారిని 4 సంవత్సరాల నుండి అక్రమంగా జైల్లో నిర్బంధించటం అన్యాయమని దళిత సంఘాలు, కెవిపిఎస్ నాయకులు విమర్శించారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సీహెచ్.రాజేష్ మాట్లాడారు. కేంద్రప్రభుత్వం పౌర హక్కులు, దళిత జాతీయ నాయకులను వేధించటం బాధాకరమన్నారు. బిఎస్‌పి నియోజకవర్గ నాయకులు వార పాపారావు, సిపిఎం నాయకుడు బి.వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ బీమాకొరెగావ్ కేసులో బాధితులకు న్యాయం జరిగే వరకూ ఐక్య పోరాటాలు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షులు దావులూరి అజయాకర్, కార్యదర్శి మేకల అనిల్, ఉపాధ్యక్షులు ఇదా అరవింద్, సహాయ కార్యదర్శి చేబ్రోలు హేమంత్, కమిటీ సభ్యులు మన్యం నరసింహారావు, గుల్లంకి ఈశ్వర్ కుమార్, దళిత సంఘాల నాయకులు కళ్ళేపల్లి రంగారావు, రావేళ్ళ ప్రభాకర్, బి.దుర్గాప్రసాద్, డి.నిరంజనరావు, ఆర్.రాజు, బాషా నవాబు, ఉద్దగిరి సుబ్బారావు, సిపిఎం నాయకులు పి.దేవసహాయం తదితరులు పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.



నినాదాలు చేస్తున్న నాయకులు

వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)

ప్రస్తుతం జరుగుతున్న శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్‌సి వర్గీకరణ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్‌చేస్తూ మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్‌పి) కృష్ణాజిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కలక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఉమ్మడి కృష్ణాజిల్లా ఎంఎస్‌పి పర్యవేక్షకులు మంద వెంకటేశ్వరరావు మాట్లాడారు. మంద కృష్ణ నాయకత్వంలో ఉద్యమం చేస్తుంటే రాజకీయ పార్టీలు ఎన్నికల ముందు వర్గీకరణ అంశంలో మాట ఇచ్చి ఎన్నికల తర్వాత మాట తప్పుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ధర్నాలో కొల్లూరి బసవ,చిలక సూర్య జునపూడి గణేష్, పోతర్లంక అనొక్కు, చిలుమూరు కిషోర్, పోతర్లంక రాకేష్, జునపూడి వృద్ధీ, జునపూడి చిన్న, ముష్టి, జునపూడి చంటి, కొక్కిలిగడ్డ చిట్టిబాబు, మట్ట గోపాలకృష్ణ, కారుమూరి వృద్ధీ, తాడంకి చిన్న పండు, కొముకూరి బాబూరావు, ఐదుగుళ్లపల్లి నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

సాధారణ ఛార్జీతో హైదరాబాద్‌కు స్పెషల్ బస్సు

ప్రజాశక్తి-గన్నవరం

సాధారణ ఛార్జీలతోనే సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 6 నుండి 14వ తేదీ వరకు ప్రతి రోజూ రెండు సూపర్ లగ్జరీ బస్సులు హైదరాబాద్ నుండి గన్నవరంకు స్పెషల్‌గా నడుపబడునట్లు డిపో మేనేజర్ శివాజీ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ బస్సులు భేల్ లో రాత్రి 8:30, 9.25 గంటలకు బయలుదేరి గన్నవరంకు 5:00, 6 గంటలకు చేరుతుందని పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ తర్వాత 16 నుంచి 20వ తేదీ వరకూ ప్రతిరోజూ రాత్రి గన్నవరంలో 9-30 , 10:30కు బస్సులు హైదరాబాద్ బిహెచ్ఇఎల్‌కు వెళ్తాయన్నారు. రిటర్న్ టిక్కెట్ తీసుకునేవారికి ఛార్జీలో 10 శాతం రాయితీ ఇస్తారని వివరించారు.

పెదపారుపూడిలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-పెదపారుపూడి

ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంత ప్రజలు



సద్వినియోగించుకోవాలని ఆ గ్రామ సర్పంచ్ చప్పిడి సమీరా కిషోర్ అన్నారు. మండల కేంద్రమైన పెదపారుపూడి పంచాయతీ కార్యాలయం వద్ద డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ వైద్యులు 18 రకాల రోగాలను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామ ప్రముఖులైన అట్లూరి మల్లికార్జునరావు జ్ఞాపకార్థం అతని మనవరాలు నీతు చౌదరి భర్త ఫణి కుమార్‌ల సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చాపరాల పున్నయ్య, పునుకొల్లు ప్రసాద్, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

రైతుల గోడు పట్టించుకోకపోతే త్వరలో కలెక్టరేట్‌ను ముట్టడి చేస్తామని తెలుగు రైతు మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షుడు, మచిలీపట్నం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ హెచ్చరించారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా శుక్రవారం సుల్తానగరం, ఎస్ఎన్ గొల్లపాలెం తదితర గ్రామాలలో వరి పంట పొలాలను పరిశీలించి, కత్తిపూడి, ఒంగోలు హైవే రోడ్డుపై ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించి, రైతుల బాధలను అడిగి తెలుసుకున్నారు.కత్తిపూడి, ఒంగోలు హైవే రోడ్డుపై కొన్ని వేల ఎకరాల లోని వరి పంట గత 20 రోజులుగా రోడ్డుపై రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని కొనే పరిస్థితి కనబడకపోవడం వల్ల రైతులు ఎంతో ఆవేదన చెందుతున్నారన్నారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే ఆన్లైన్ లేకుండా కొనుగోలు చేయాలని రైతుల తరఫున డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మచిలీపట్నం పార్లమెంట్ ప్రచార కార్యదర్శి పి.వి.ఫణి కుమార్, పార్లమెంటు నాయకుడు లంకే శేషగిరి, టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి చంద్ర వెంకటేశ్వరరావు, వీరంకి ముని, చిట్టిబొమ్మ వనరాజు, వేమూల శివాజీ, రాయన శివ, రాజులపాటి నాగేశ్వర్రావు, లంకే హరికృష్ణ, మన్నేం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

భాషా సంస్కృతుల పరిరక్షణకు నడుం కట్టాలి



తెలుగు రచయితల మహాసభలు - ప్రత్యేకతలు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: నగరంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో జరుగుతున్న ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో భాగంగా కవులు, కళాకారులు, భాషాభిమానులు, భాషావేత్తలు, ముఖ్యంగా తెలుగు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన వివిధ సదస్సులు, సమావేశాలు, కవి సమ్మేళనాల్లో ప్రధానంగా తెలుగుభాషా పరిరక్షణ కోసం చేయాల్సిన కార్యక్రమాల గురించి చర్చించడం, ప్రముఖులు ఉపన్యసించడం జరిగింది. ఈ మహాసభలకు మన రాష్ట్రంతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన రచయితలు, విదేశీ రచయితలో పాటు సుమారు 800 మందికిపైగా పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు. రెండో రోజు పెద్ద సంఖ్యలో రచయితలు రానున్నారని తెలిపారు.

బాల్ పాయింట్ పెన్ను ప్రత్యేక ఆకర్షణ.

మహాసభల ప్రధాన వేదిక ఆదికవి నన్నయ్య వేదిక ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటు చేసిన ప్రపంచంలోనే అతిపెద్ద బాల్ పాయింట్ పెన్ను విశేషంగా ఆకట్టుకుంటుంది. మాకునూరి శ్రీనివాసరావు ఇత్తడితో తయారు చేయించిన బాల్‌పెన్నును ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. ఈ పెన్ను పొడవు 18 అడుగుల 0.53 అంగుళాలు కాగా, బరువు 37.23 కిలోలు ఉంటుందని తెలిపారు. ఈ పెన్నుమీద భారతీయ పురాణాలలోని దృశ్యాలతో పాటు తొమ్మిది రకాల నృత్య భంగిమలు, భారతీయ సంగీత వాయిద్యాలతో చెక్కినట్లు తెలిపారు. ఈ పెన్ను గిన్నిస్ వరల్డ్ రికార్డు కూడా సాధించింది.


ప్రజాశక్తి బుక్‌స్టాల్

ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో భాగంగా సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రజాశక్తి బుక్ స్టాల్ విశేషంగా ఆకట్టుకుంది. తెలుగు రచయితలు, కవులు, వివిధ సైన్సు పుస్తకాలతో పాటు తెలుగు సాహిత్యానికి సంబంధించిన పుస్తకాలు ఎన్నో ఉన్నాయి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కవులు స్టాల్‌ను సందర్శిస్తున్నారు.

సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి వెంకట రమణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

సామాజిక, వ్యక్తిగత విలువలు భాషా సంస్కృతులతో ముడిపడి ఉంటాయని, వాటిని కాపాడుకోవడానికి కవులు, రచయితలు, కళాకారులు నడుం కట్టాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకట రమణ పిలుపునిచ్చారు. విజయవాడ పి.బి.సిద్ధార్థ ఆడిటోరియంలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో భాగంగా ఆదికవి నన్నయ్య వేదికపై శుక్రవారం సాయంత్రం 'తెలుగు వెలుగుల సభ' అనే అంశంపై సభ జరిగింది. ముఖ్య అతిథిగా నూతలపాటి వెంకట రమణ మాట్లాడారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో తెలుగు అనుసంధానం జరగాలంటే భాషలో ఆధునీకత ఉండాలన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా భాషలో మార్పులు రావాలన్నారు. వాడుక భాషా ఉద్యమం ద్వారా తెలుగును సామాన్యుడి భాషగా నిలపెట్టకపోతే



వెంకయ్యనాయుడుకు జ్ఞాపిక అందజేస్తున్న నిర్వాహకులు

బహుశా మన భాష మనుగడే కష్టమయ్యేదన్నారు. న్యాయస్థానాల్లో కూడా మాతృభాషను ప్రవేశపెట్టక తప్పబోదన్నారు. అందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం కోసం సరైన పదజాలం కోసం పరిశోధనలు వేగవంతం చేయాలన్నారు. సాంకేతిక, న్యాయనిపుణులు, భాషావేత్తలు, తెలుగు పండితులతో పాటు రచయితలు కూడా ఇందులో భాగస్వాములు కావాలన్నారు. భాష ఉనికిని చాటుతుందన్నారు. దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రతి ఇంట్లో తెలుగు వెలగిన నాడే వ్యక్తుల మనోవికాసం, సమాజ వికాసం జరుగుతాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పలు భాషలు సంక్షోభం ఎదుర్కొంటున్న ఈతరుణంలో ప్రపంచం నలుమూలలా నుండి వచ్చిన తెలుగు రచయితలు, అనేక రంగాలకు చెందిన భాషాభిమానులు భాషను కాపాడుకోవాలనే తపనతో ఇక్కడ సమావేశం అవ్వడం గొప్ప పరిణామమన్నారు. ప్రజలను చైతన్యవంతులను చేయడంలో మన దేశాన్ని స్వాతంత్ర్య పథంలో నడిపించడంలో అంతకుముందూ, ఆతరువాత సామాజిక సంస్కరణలకు ఊపు ఇవ్వటంలో తెలుగు సాహిత్యం ఎంతో కీలకపాత్ర పోషించిందన్నారు. ఇప్పటికైనా ప్రతిఒక్కరూ మన భాషను కాపాడుకోవడం కోసం కృషి చేయాలన్నారు.

తెలుగును కాపాడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే : గరికపాటి

తెలుగు సాహిత్యాన్ని కాపాడాల్సిన బాధ్యత నేటి ఉపాధ్యాయులపైనే ఉందని పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ గరికపాటి నరసింహారావు అన్నారు. తెలుగు భాష పెద్ద ప్రమాదంలో పడిందనీ, భాషను రక్షించుకోవాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం ఇంగ్లీషు జ్వరం పట్టుకుందని, మన ఆచారాలు, మన వేషం, మన భాష, మార్చివేసి సర్వం ఆంగ్లమయం చేశామన్నారు. దీనితో తెలుగు భాష ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు మన రాష్ట్రంలో ఎక్కడైనా తెలుగు మాధ్యమ పాఠశాలలు ఉన్నాయోమో అని వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తెలుగు పద్యం , తెలుగు శతకం విద్యార్థులతో చెప్పించటం ద్వారా తెలుగుభాషను పరిరక్షించుకోవచ్చని మంచి పద్యాలతో సహా ఆయన వివరించారు. సభకు ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవాధ్యక్షులు మండలి బుద్ధ ప్రసాద్ అధ్యక్షత వహించారు. గౌరవ అతిథిగా సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, పద్మశ్రీ పురస్కార గ్రహీత అన్నవరపు రామస్వామి, దండమూడి సుమతీ రామమోహనరావు, సినీ గేయరచయిత భువన చంద్ర, గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత స్వర వీణాపాణి పాల్గొన్నారు. తొలుత 'గమ్యం-గమనం' పుస్తకాన్ని నూతలపాటి వెంకటరమణ ఆవిష్కరించారు.

నేటి కార్యక్రమాలు

- ఉదయం 9 గంటలకు ఆదికవి నన్నయ్య వేదికపై 'మారుతున్న సామాజిక పరిస్థితుల్లో రచయితల పాత్ర' అనే అంశంపై సదస్సు.
- ఉదయం 11 గంటలకు ఆదికవి నన్నయ్య వేదికపై ' విదేశీ ప్రతినిధుల సదస్సు.
- మధ్యాహ్నం 12.30 గంటలకు ఆదికవి నన్నయ్య వేదికపై మహిళా ప్రతినిధుల సదస్సు.
- మధ్యాహ్నం 2.30 గంటలకు ఆదికవి నన్నయ్య వేదికపై రాష్ట్రేతర ప్రతినిధుల సదస్సు.
- ఉదయం 9 గంటలకు నందమూరి తారకరామారావు వేదికపై సాంస్ృకతిక రంగ ప్రతినిధుల సదస్సు.
- ఉదయం 9 గంటలకు పివి నరసింహారావు వేదికపై మహిళా ప్రతినిధుల కవి సమ్మేళణం
- సాయంత్రం 4 గంటలకు నందమూరి తారకరామారావు వేదికపై సామాజిక మార్పులు - సాహిత్య ప్రక్రియలు అనే అంశంపై సదస్సు.



ప్రజాశక్తి బుక్‌స్టాల్



సభకు హాజరైన ప్రతినిధులు

క్యాట్ ఫలితాల్లో నగర విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఐఐఎం విద్యా సంస్థల్లో ప్రవేశానికి నిర్వహించిన క్యాట్-2022 ఫలితాల్లో నగరంలోని 'టైమ్' సంస్థ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనపరచినట్లు సంస్థ డైరెక్టర్ పి.వి.నరసింహ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని సంస్థ కార్యాలయంలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు అభినందన సభ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ నరసింహ మాట్లాడుతూ విజయవాడ శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీకి చెందిన నెల్లూరి సంజీవన్ 99.66 పర్సంటేజ్ సాధించి రాష్ట్రంలోనే అగ్రస్థానం సాధించాడని తెలిపారు. బి.ఎ.వి.ఎస్.ఆర్.గుప్త 99.23, ఆర్.విష్ణువిశాల్ 99.02, షబమ్ 99.01, ఆర్.సంతోష్ ప్రీతమ్ 98.92, టి.రమేష్‌బాబు 98.21, వై.పృథ్వీ నారాయణ 96.21, పి.కార్తిక్ 95.70, ఎం.పర్వీన్ 95.63, వి.రాజీవ్ 95.07 పర్సంటేజ్ సాధించి రాష్ట్రంలోనే అగ్రస్థానం నిలిచారన్నారు. వీరందరికి దేశంలోని ప్రతిష్టాత్మకమైన ఐఐఎం (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్)లలో సీటు వస్తుందన్నారు. క్యాట్-2021లో కూడా 18 మంది విద్యార్థులు ఐఐటిలో సీటు సాధించడంతో పాటు పది మంది విద్యార్థులకు 95కిపైగా పర్సంటేజ్ సాధించారన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనపరచిన విద్యార్థులను టైమ్ సంస్థ ఫ్యాకల్టీ నువ్వుల విజయరాజు, తోట సత్యనారాయణ, కె.సుబ్బయ్య, డి.నాగ మల్లేశ్వరావు అభినందించారు.









హై లైఫ్ బ్రైడ్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: వివాహాల సందర్భంగా మహిళల కోసం ప్రత్యేకంగా వస్త్రాలను అందించాలనే ఉద్దేశంతో హై లైఫ్ బ్రైడ్స్ ఎగ్జిబిషన్‌ను రింగురోడ్డు వద్ద గల హెూటల్ నోవాటెల్ నందు శుక్రవారం ఉదయం ప్రారంభమైంది. ఈసందర్భంగా పలువురు ఫ్యాషన్ డిజైనర్లు, మిస్ ఇండియా ఆంధ్రప్రదేశ్ 2022 లిఖిత పాల్గొని ఎగ్జిబిషన్‌ను ప్రారంభించింది. ఈసందర్భంగా ప్రదర్శన ఆర్గనైజర్ పి.డొమినిక్ మాట్లాడుతూ అతి పెద్ద ఎగ్జిబిషన్‌లలో హై లైఫ్ బ్రైడ్స్ ఒకటన్నారు. వెడ్డింగ్ ఫ్యాషన్స్, జ్యువెలరీ, బ్రైడల్ ఫ్యాషన్ అవసరాతో పాటుగా ఫ్యాషన్ లైఫ్‌స్టయిల్ ఉత్పత్తులు ఉన్నాయన్నారు. ఈప్రదర్శన ఈనెల 25వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఉంటుందని తెలిపారు.

యువజనోత్సవాల్లో కెబిఎన్ ప్రతిభ

ప్రజాశక్తి-వన్‌టౌన్: కృష్ణా విశ్వవిద్యాలయం ఇటీవల నిర్వహించిన అంతర్ కళాశాల యువజనోత్సవాల్లో కేబీఎన్ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచి పలు బహుమతులను సాధించారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు తెలిపారు. పోటీల్లో కళాశాల పక్షాన పాల్గొన్న విద్యార్థులు వెస్టన్ వోకల్ (సోలో), కొలేజ్, పోస్టర్ మేకింగ్, స్పాట్ ఫోటోగ్రఫీ తదితర అంశాల్లో ప్రథమ, వన్‌యాక్ట్ ప్లేలో ద్వితీయ, మైమ్, ఫోక్ ఆర్కెస్ట్రా, క్లాసికల్ డాన్స్, వెస్టన్ వోకల్ (గ్రూప్), క్విజ్, ఎలక్యూషన్, క్లాసికల్ వోకల్ తదితర అంశాల్లో తతీయ బహుమతులను సాధించినట్లు వివరించారు. బహుమతులను పొందిన విద్యార్థులను వారిని తీర్చిదిద్దిన అధ్యాపక బందాన్ని కళాశాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, డ్రమొటిక్ అసోసియేషన్ కన్వీనర్ వి.శేషగిరిరావు పాల్గొన్నారు.

